

దర్శించండి - తరించండి

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయకస్వామి వారి దేవస్థానం

కాణిపాకం, ఐరాల (మం), చిత్తూరు జిల్లా.

సత్య ప్రమాణాలకు, ప్రత్యక్ష నిదర్శనం...

శ్రీ వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం శ్రీ స్వామి వారి

శాశ్వత అన్నదాన ట్రస్టులో భాగస్వామ్యం కండి. మీ విరాళాలను ఆన్‌లైన్‌లో కూడా పంపవచ్చు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కాణిపాకం బ్రాంచ్

A/c No. 30178925930, IFSC No. SBIN0010105

మరిన్ని వివరాలకు : 08573-281112, 281747



# వార్తాప్రభ

RNI No. APTEL/2004/12176

epaper : https://varthaprabha.com

సమగ్ర వార్తా దినపత్రిక

విజయవాడ, హైదరాబాద్ నుండి ప్రచురణ

| విజయవాడ | సంపుటి : 25 | సంచిక : 91 | ది. 9-7-2026 | గురువారం | పేజీలు : 8 | వెల : రూ.1/- |
|---|---|---|---|---|---|---|
| VIJAYAWADA | Vol.No : 25 | Issue No : 91 | Date : 9-7-2026 | Thursday | Pages : 8 | Rs.1/- |


## నారా లోకేష్ బృందానికి హ్యాట్సాఫ్!



**అమరావతి,జూలై 8 (వార్తాప్రభ) :** ఆంధ్రప్రదేశ్ విద్య, ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ నేతృత్వంలోని బృందం ఆర్థిక దౌత్యం పూర్తి స్థాయిలో విజయవంతంగా సాగుతోంది. నారా లోకేష్ బృందానికి హ్యాట్సాఫ్ అంటూ కోట్రా , ఇండియా, దక్షిణాసియా హెడ్ క్యుంగ్‌హూన్ కిమ్ అభినందనలు తెలిపారు. ఈ మేరకు ఆయన ట్విట్టర్ లో స్పందిస్తూ... నారా లోకేష్ బృందం ఆంధ్రప్రదేశ్ అందించగల ప్రోత్సాహకాలు, విశేషాలను ప్రదర్శిస్తూ షూఆల్స్, సోలమ్, ఏపాక్ట్, శాంసంగ్, ఎల్జీ, బూ యంగ్, హ్యోసెంగ్ తదితర మరెన్నో కంపెనీలను కలిసింది. పర్యటన ఇంకా సగంలోనే ఉంది-శుక్రవారం సియోల్ లో ఆంధ్రప్రదేశ్ రోడ్‌షో జరగనుంది. నారా లోకేష్ బృందానికి హ్యాట్సాఫ్ అని ట్విట్టర్ లో కొనియాడారు.

# హాస్టళ్లు కాదు...ఇక గురుకులాలనే నిర్మిద్దాం

- ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల్లోని మెరిట్ విద్యార్థులకు ప్రత్యేక శిక్షణ కేంద్రాలు
- సంక్షేమ శాఖల విద్యాసంస్థల్లో చదివిన పూర్వ విద్యార్థుల నెట్ వర్కింగ్
- రూ.100 కోట్లతో హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్ల మరమ్మత్తులు
- బడుగుల జీవనోపాధికి కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల నిధులకు పీ4 అనుసంధానం
- సంక్షేమ శాఖలపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి, జూలై 8 (వార్తాప్రభ) :** బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు ప్రభుత్వం తీపి కబురు అందించింది. ప్రభుత్వ వసతిగృహాలు, గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులకు చెల్లించే డైట్ ఛార్జీలను 10 శాతం పెంచాలని నిర్ణయించింది. ప్రస్తుతం ఇస్తున్న డైట్ ఛార్జీల్లో 10 శాతం పెంచాలని ఈ మేరకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశించారు. రాష్ట్ర సచివాలయంలో సంక్షేమ శాఖలపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సమీక్ష సందర్భంగా విద్యార్థులకు డైట్ ఛార్జీలు పెంచాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఉన్నాయని.. వచ్చే ఏడాది నుంచి పెంచుదామని ఆర్థిక శాఖ అధికారులు సూచించినా... ఈ ఏడాది రెండో త్రైమాసికం నుంచే డైట్ ఛార్జీల పెంపు వర్తింపజేయాలని సీఎం స్పష్టం చేశారు. బలహీనవర్గాల విద్యార్థుల కోసం డైట్ ఛార్జీలు పెంచాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..."బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీల జీవితాల్లో విద్య ద్వారానే మార్పు వస్తుంది. దీనికి తగినట్టుగానే వారికి అన్ని రకాల అవకాశాలు కల్పించాలి. మెరుగైన విద్య, మౌళిక సదుపాయాలతో పాటు పౌష్టికాహారాన్ని అందించాల్సిన అవసరం ఉంది. ఈ మేరకే డైట్ ఛార్జీలు పెంచుతున్నాం. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు లబ్ది చేకూర్చే విషయంలో వారికి కలిగే ప్రయోజనాన్ని పరిగణనలోకి తీసుకోవాలి' అని సీఎం చంద్రబాబు అన్నారు.

**కార్పొరేట్‌కు ధీటుగా ప్రభుత్వ విద్యా సంస్థలు..** సంక్షేమ శాఖలకు చెందిన విద్యాసంస్థల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని సీఎం స్పష్టం చేశారు. ఈ మేరకు రాష్ట్రంలో పెద్ద ఎత్తున గురుకులాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ విద్యా సంస్థలను కార్పొరేట్‌కు ధీటుగా తీర్చిదిద్దాలని వ్యాఖ్యానించారు. 'హాస్టళ్ల స్థానంలో గురుకులాల నిర్మాణం చేపట్టేందుకు పెద్దపీట వేయాలి. రెసిడెన్షియల్ స్కూళ్లల్లో నెట్‌జీరో విధానాన్ని అమలు చేయడం వల్ల ఎలాంటి ఉపయోగాలు ఉన్నాయో విశ్లేషించాలి. బయో డైవర్శిటీ పార్కుల తరహాలో గురుకులాలను నిర్వహించాలి. మెరుగైన వసతులు, మౌళిక సదుపాయాలతో గురుకులాలను నిర్మిద్దాం. అన్ని రెసిడెన్షియల్ స్కూళ్లు, హాస్టళ్ల మెయింటెనెన్స్ గ్రాంట్ ఇవ్వాలి. దీని నిమిత్తం రూ.100 కోట్లు కేటాయిస్తున్నాం. హాస్టళ్లు, గురుకులాల్లో చదివే విద్యార్థులను ఉన్నత విద్య, పోటీ పరీక్షలకు ప్రిపేర్ చేసేలా చర్యలు తీసుకోవాలి. ఐఐటీ, ఎన్ఐటీ, నీట్ వంటి పోటీ పరీక్షల్లో ప్రతిభ కనబరిచేలా శిక్షణ ఇప్పించాలి. పోటీ పరీక్షలకు గురుకులాల్లో చదువుతోన్న విద్యార్థులను సిద్ధం చేయాలి. విద్యతో సమానంగా శిక్షణ అందించాలి. బెస్ట్ టీచర్స్ నియమించి క్వాలిటీ ట్రైనింగివ్వాలి. హాస్టళ్లు, గురుకులాల్లో చదువుకుంటూ ప్రతిభ కనబరిచే ఇంటర్ విద్యార్థుల కోసం ప్రత్యేక శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేయాలి. ఈ మేరకు పైలెట్ ప్రాజెక్టు కింద కొన్ని ప్రత్యేక శిక్షణ కేంద్రాలు ప్రారంభించండి. ఐటీఐ, పాలిటెక్నిక్ కాలేజీలను మ్యాపింగ్ చేసి... నైపుణ్యం పెంచి పారిశ్రామిక అవసరాలకు వర్క్‌ఫోర్స్ సిద్ధం చేయాలి. హాస్టళ్లు, గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించేలా ఓ వైద్య విభాగాన్ని ఏర్పాటు చేయాలి. సంక్షేమ హాస్టళ్లను ఎన్ఆర్ఐలు అడాప్ట్ చేసుకునేలా వారితో సంప్రదింపులు జరపాలి. సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ స్కూళ్లు గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల్లో పూర్వ విద్యార్థుల నెట్ వర్కింగ్ చేయాలి. రెసిడెన్షిల్ స్కూళ్లు, గురుకులాల్లో స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి విద్యా, వైద్య సేవలు అందించే వాళ్లకి అవకాశం కల్పించాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.

**పథకాల లబ్ది పేదలకు అందాలి..** "పేదలు, బలహీన వర్గాలకు సంక్షేమం అందించడమే కాదు... వారి జీవనోపాధిని మెరుగు పరిచి... మరింత ఆదాయాలు సమకూర్చేందుకు అన్ని మార్గాలను అన్వేషించాలి. ప్రభుత్వం వైపు నుంచి అందించే సంక్షేమం, మెప్మా, డ్వాక్రా పథకాల ద్వారా ఉపాధి కల్పించడంతోపాటు... పీ4 ద్వారా సాయం అందాలి.

## కనీస మద్దతు ధరకు పొగాకు కొనాల్సిందే..

- రైతుల్ని ఇబ్బంది పెట్టే కంపెనీలపై కఠిన చర్యలు
- టొబాకో బోర్డుపైనా సీఎం చంద్రబాబు అసంతృప్తి
- ఇండెంట్‌కు మించి సాగుతో ధర తగ్గిందన్న అధికారులు



**అమరావతి, జూలై 8 (వార్తాప్రభ) :** రైతుల్లో నమ్మకం, ధైర్యం కల్పించేలా వెంటనే పొగాకు కొనుగోళ్లు పెద్దఎత్తున జరపాలని, ఇందుకోసం వేలం ప్రక్రియను వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పొగాకు కంపెనీలకు స్పష్టం చేశారు. ట్రేడర్లు కొనుగోళ్లు తగ్గించడం సరికాదని, కర్నాటకలో తలెత్తని సమస్య ఏపీలో ఎందుకు ఉత్పన్నం అవుతోందని సీఎం ప్రశ్నించారు. టొబాకో బోర్డు పనితీరుపైనా అసంతృప్తి వ్యక్తం చేశారు. రైతులను ఇబ్బందిపెట్టేలా నడుచుకుని కంపెనీలు గుడ్ విల్ పోగొట్టుకోవద్దని, కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. రైతులు ప్రత్యామ్నాయ పంటలకు మళ్లితే... తలెత్తే పరిస్థితి గురించి పొగాకు కంపెనీలు ఆలోచన చేయాలన్నారు. సచివాలయంలో బుధవారం పొగాకు కొనుగోళ్ల ప్రస్తుత స్థితిపై అధికారులు, ట్రేడర్లతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. మొత్తం 28 కంపెనీలు సమర్పించిన ఇండెంట్ వివరాలు, ప్రస్తుతం జరిపిన కొనుగోళ్ల శాతాన్ని సమీక్షలో ముఖ్యమంత్రి పరిశీలించారు. ఇండెంట్ ఇచ్చి కొనుగోలు చేయకుండా ప్రభుత్వానికి సహకరించకపోతే సహించేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన కనీస మద్దతు ధర కిలోకు రూ.200 తగ్గకుండా, మొత్తం కొనుగోళ్లు జరిపితీరాలన్నారు. ముఖ్యంగా అతిపెద్ద మాన్యుఫ్యాక్చరింగ్ కంపెనీలు అయిన ఐటీసీ లిమిటెడ్, గాడ్ ఫ్రే ఫిలిప్స్ (ఐ) లిమిటెడ్, వీఎస్టీ ఇండస్ట్రీస్ 95.50 మిలియన్ మెట్రిక్ టన్నుల పంట కొనుగోళ్లకు ఇండెంట్ ఇవ్వగా... ఇప్పటివరకు కేవలం 17.6 మిలియన్ మెట్రిక్ టన్నుల పొగాకు మాత్రమే కొనుగోలు చేయడాన్ని తప్పుబట్టారు. ఈ సీజన్లో ఐదవ సారి ఇదే అంశంపై సమీక్ష నిర్వహించాల్సి వచ్చిందంటే కంపెనీల నిర్లక్ష్యం స్పష్టంగా కనిపిస్తోందన్నారు. రైతులు డిమాండ్‌కు మించి పొగాకు సాగు చేయడం ప్రస్తుత సమస్యకు కారణమని ట్రేడర్లు సీఎంకు వివరించారు. ఇప్పటికే అవసరానికి మించి కొనుగోళ్లు చేశామని... దానికి తోడు ఎగుమతులు కూడా తగ్గాయని తెలిపారు. అయినప్పటికీ కొనుగోళ్లు కొనసాగిస్తామని కంపెనీల ప్రతినిధులు వెల్లడించారు. పొగాకు బహిరంగ మార్కెట్ లేకపోవడం సమస్యను తీవ్రం చేశాయని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే కంపెనీలు 142 మిలియన్ కేజీలకు ఇండెంట్ ఇవ్వగా, రైతులు 232 మిలియన్ కేజీల పొగాకు ఉత్పత్తి చేశారన్నారు. దీంతో ధర పతనం కావడం, కొనుగోళ్లు లేకపోవడం జరిగిందని తెలిపారు. ఈ సమీక్షలో మంత్రులు అచ్చెన్నాయుడు, ఆనం రామనారాయణ రెడ్డి, గొట్టిపాటి రవికుమార్, డోలా బాలవీరాంజనేయ స్వామి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## సొంతిళ్లులా బీసీ గురుకులాలు, హాస్టళ్లు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- 10 శాతం డైట్ ఛార్జీల పెంపు, రూ.500 కోట్ల సాస్కి నిధుల కేటాయింపుపై హర్షం
- బీసీల విద్యకు కూటమి ప్రభుత్వం ప్రోత్సాహం
- సీఎం చంద్రబాబుకు మంత్రి సవిత ధన్యవాదాలు



**అమరావతిజూలై 8 (వార్తాప్రభ) :** అన్ని సంక్షేమ గురుకులాలు, హాస్టళ్లలో విద్యనభ్యసించే విద్యార్థుల డైట్ బిల్లులు పెంచుతూ కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోడంపై రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత హర్షం వ్యక్తంచేశారు. ఎంజేపీ స్కూళ్ల శాశ్వత భవన నిర్మాణాలకు రూ.500 కోట్ల సాస్కి నిధులు మంజూరు చేస్తూ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాలు జారీచేశారు. బీసీ బిడ్డల విద్య పట్ల సీఎం చంద్రబాబుకున్న చిత్తశుద్ధికి డైట్ ఛార్జీల పెంపుతో పాటు సాస్కి నిధులు మంజూరే నిదర్శనమన్నారు. ఈ మేరకు బుధవారం మంత్రి సవిత ఒక ప్రకటన చేశారు. రాష్ట్ర సచివాలయంలో సీఎం చంద్రబాబునాయుడు అన్ని సంక్షేమ శాఖ మంత్రులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రస్తుతమిస్తున్న డైట్ ఛార్జీలకు పది శాతం పెంచుతూ నిర్ణయం తీసుకున్నారు. ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాలు కల్పించే ఉద్దేశంతో రూ.500 సాస్కి నిధులు జారీచేయాలని ఆర్థిక శాఖను ఆదేశించారు. ఈ నిర్ణయాలపై మంత్రి సవిత హర్షం వ్యక్తంచేశారు. ప్రస్తుతం పెరుగుతున్న ధరల దృష్ట్యా అన్ని గురుకులాలు, హాస్టళ్లలో అమలవుతున్న పది శాతం డైట్ ఛార్జీలు పెంచాలని సీఎం చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకోవడం వల్ల విద్యార్థులకు మరింత నాణ్యమైన పౌష్టికాహారం అందించే వీలుకలుగుతుందన్నారు. ముఖ్యంగా బీసీ బిడ్డల విద్యకు కూటమి ప్రభుత్వం రెండేళ్లలో వందల కోట్లు వెచ్చిస్తోందన్నారు. అధికారంలోకి రాగానే గత ప్రభుత్వం పెట్టిన రూ.110 కోట్ల డైట్ బిల్లులను చెల్లించిందన్నారు. ఎప్పటికప్పుడు డైట్, కాస్మోటిక్ ఛార్జీలు చెల్లిస్తూ వస్తోందన్నారు.

**గురుకుల విద్యకు మరింత ప్రోత్సాహం..** ఎంజేపీ గురుకులాల అభ్యున్నతికి తమ అధిక ప్రాధాన్యమిస్తోందని మంత్రి సవిత తెలిపారు. ఇటీవల ఆరు ఎంజేపీ గురుకుల బాలికల పాఠశాలలను కళాశాలలుగా అప్ గ్రేడ్ చేశామన్నారు. కొత్తగా పది గురుకుల పాఠశాలలను మంజూరు చేశామన్నారు. ఇప్పుడు ఎంజేపీ గురుకులాలకు శాశ్వత భవనాలు కల్పించాలన్న లక్ష్యంతో రూ.500 కోట్ల సాస్కి నిధుల మంజూరుకు సీఎం చంద్రబాబు ఆదేశించడం ఆనందకర విషయమన్నారు. డైట్ ఛార్జీల పెంపుతో సాస్కి నిధులు మంజూరుకు సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకోవడంపై మంత్రి సవిత హర్షం వ్యక్తం చేస్తూ, బీసీ బిడ్డల తరఫున ధన్యవాదాలు తెలియజేశారు. బీసీ గురుకులాల్లో సొంతింటి కంటే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. నాణ్యమైన విద్యతో పాటు రుచికరమైన పౌష్టికాహారం అందిస్తున్నామన్నారు.


**మహారాజశ్రీ విజయవాడ 1వ అదనపు సివిల్ జడ్జి (జూనియర్ డివిజను) కోర్టులో**

O. S. No. 19 / 2025

Between:

నేతుల విజయ భాస్కర్
S/o లేటు సత్యం,
డోరునెంబరు. 8-10-4/2,
అబ్దుల్ రజాక్ వీధి,
విజయవాడ-1.

--------వాది

మరియు

ఆదిరెడ్డి యేసుబాబు
S/o లేటు దేవుడు
C/o కె.చంద్రమౌళి
యాదవుల బజారు ఎదురు,
తాలూకా ఆఫీసు రోడ్డు,
రాయనపాడు-521241

--------ప్రతివాది

పై నెంబరు దావాలో వాది, ప్రతివాదిపై ప్రోనోటు బాకీ రాబట్టు కొనుటకు , దావా దాఖలు చేయగా, ప్రతివాదినూ, పై కోర్టులో ది. 12-8-2026వ తేదీన ఉదయం గం॥10.30 ని॥లకు హాజరై తమ ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేనిచో పరోక్షమముగా తీర్మానించెదరు.

**(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

**వాయిదా తేది :12.08.2025**

ఇట్లు

**P.N.P.K. Tilak**
Advocate for Plaintiff
Vijayawada
Cell : 9440197815



**మహారాజశ్రీ కృష్ణా జిల్లా మచిలీపట్నం 1వ అదనపు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో**

O. S. No. 152 / 2023

Between:

UCO-BANK, MACHILIPATNAM,
Rep.,by its Manager

--------వాది

మరియు

M/s.JCS Sea Foods, Rep. by its Proprietor Chakka Rajeswari

--------ప్రతివాది

TO. **ప్రతివాదిఅడ్రస్ :**

M/s.JCS Sea Foods , Rep. by its Proprietor :Chakka Rajeswari W/o.Madhava Rao, D.No. 1-153 , Sivaganga, Machilipatnam, Krishna District.

పై నెంబరు దావా లో ప్రతివాది అయిన మీకు నోటీసు అమలు నిమిత్తం ది 30.07.2026 నకు వాయిదా అయియున్నది. కావున సదరు వాయిదారోజున ఉదయం గం. 10.30ని. లకుపై కోర్టు వారి యెదుట హాజరై మీకుగల ఆక్షేపణలు తెలుపు కొనగలరు లేని యెడల మీపరోక్షమున తదుపరి గ్రంధములు జరిపించబడును.

**(శ్రీకోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)**

**మండల దుర్గాప్రసాద్**
**మండల ఝాన్సీలక్ష్మి**
**వాది తరపున న్యాయవాదులు**
**మచిలీపట్నం.**


## ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలకు మరింత విస్తృత ప్రచారం

### -డిజిటల్ కమ్యూనికేషన్ బలోపేతంపై మంత్రి కొలుసు పార్థసారధి దిశానిర్దేశం




**అమరావతి, జూలై 8 (వార్తాప్రభ) :** రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను మరింత వేగంగా, ప్రభావవంతంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు డిజిటల్ కమ్యూనికేషన్ వ్యవస్థను బలోపేతం చేయాలని రాష్ట్ర సమాచార, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి ఆంధ్రప్రదేశ్ డిజిటల్ కార్పొరేషన్ అధికారులను ఆదేశించారు. రాజధాని అమరావతి పరిధిలోని తాడేపల్లిలో గల ఏపీ డిజిటల్ కార్పొరేషన్ కార్యాలయాన్ని మంత్రి బుధవారం సందర్శించి సంస్థ కార్యకలాపాలపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా గత రెండేళ్లలో ప్రభుత్వ సోషల్ మీడియా వేదికల ద్వారా సుమారు మిలియన్ల వ్యూయర్ టచ్‌పాయింట్లు నమోదైనట్లు సమావేశంలో వివరించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు మరింత సమర్థవంతంగా ప్రజల్లోకి చేరేలా డిజిటల్ ప్రచారాన్ని విస్తరించాలని మంత్రి సూచించారు.ప్రభుత్వంలోని అన్ని శాఖలు తమ కార్యక్రమాలకు సంబంధించిన ధృవీకరించబడిన సమాచారాన్ని సకాలంలో ఏపీ డిజిటల్ కార్పొరేషన్‌తో పంచుకోవాలని మంత్రి సూచించారు. దీనివల్ల ప్రభుత్వ సమాచారాన్ని వేగంగా ప్రజలకు చేరవేయడం సాధ్యమవుతుందని తెలిపారు. ప్రభుత్వ సందేశాల విస్తరణ కోసం డిజిటల్ ఇన్‌ఫ్లుయెన్సర్లను ప్రభుత్వ కమ్యూనికేషన్‌లో భాగస్వాములను చేసే విధంగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని ఏపీడీసీని ఆదేశించారు.ప్రజలకు విశ్వసనీయమైన సమాచారం అందించేందుకు పోలీసు శాఖ ధృవీకరించిన సమాచారాన్ని ఏపీడీసీతో సమన్వయం చేసుకునే ప్రత్యేక వ్యవస్థను ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల డిజిటల్ చేరువను పెంచేందుకు వ్యూహాత్మక సోషల్ మీడియా ప్రచారాలకు ప్రాధాన్యత ఇవాలన్నారు.ఈ సమావేశంలో మంత్రి పార్థసారథి సంస్థ ఉద్యోగుల సమస్యలను కూడా అడిగి తెలుసుకుని, సంస్థ కార్యకలాపాల నిర్వహణకు ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏపీ డిజిటల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ డా. రాణి సుష్మిత, ఐ & పీఆర్ స్పెషల్ ఆఫీసర్ గల్లా శేషుకుమార్, ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## నాన్నా.. మీరే నా స్ఫూర్తి: జగన్

- తన తండ్రి జయంతి సందర్భంగా నివాళి అర్పించిన జగన్
- తన తండ్రి ఆశీస్సులే తన ధైర్యం అంటూ ట్వీట్
- మిస్ యూ నాన్నా అంటూ భావోద్వేగం



**పులివెందుల, జూలై 8 (వార్తాప్రభ) :** దివంగత వైఎస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి సందర్భంగా ఇడుపులపాయలోని వైఎస్సార్ ఘాట్ వద్ద వైసీపీ అధినేత జగన్ తన కుటుంబ సభ్యులతో కలిసి ఘనంగా నివాళులర్పించారు. "మీరే నా స్ఫూర్తి.. మీ ఆశీస్సులే నా ధైర్యం.. మిస్ యూ నాన్నా" అంటూ జగన్ భావోద్వేగంతో కూడిన ట్వీట్ చేశారు. వైఎస్సార్ ఘాట్ వద్ద నివాళులర్పిస్తున్న ఫొటోలను పంచుకున్నారు. ఇడుపులపాయలో నిర్వహించిన వేడుకల్లో వైఎస్ విజయమ్మ, వైఎస్ భారతితో పాటు పలువురు వైసీపీ సీనియర్ నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు. నిరుపేదల సంక్షేమం, ఉచిత విద్య, వైద్యం, ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టుల ద్వారా వైఎస్సార్ చేసిన సేవలను ఈ సందర్భంగా నేతలు కొనియాడారు. ప్రజల హృదయాల్లో నిలిచిన నేతగా రాజన్న ఎప్పటికీ స్ఫూర్తిదాయకుడని వారు స్మరించుకున్నారు.

## ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై కాకినాడ ఆర్టీవో కొరడా ...

- ఐదు బస్సులు సీజ్
- 15 లక్షల జరిమానా




**కాకినాడ ,జూలై 8 (వార్తాప్రభ) :** కాకినాడ రవాణా శాఖ ఉప రవాణా కమిషనర్ శ్రీధర్ ఆదేశాలతో ఆర్టీవో మురళీకృష్ణ పర్యవేక్షణలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ కేవీ నాగేంద్ర ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులపై విస్తృత తనిఖీలు నిర్వహించారు.కాకినాడ నుండి హైదరాబాద్ వెళ్లే బస్సులకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా తనిఖీ చేశారు.అలాగే వాహనాల్లోని ఫైర్ సేఫ్టీ,మెడికల్ కిట్లను పరిశీలించారు.నిబంధనలు పాటించని,పన్ను చెల్లించనీ 5 ట్రావెల్స్ బస్సులపై కేసులు నమోదు చేసి రూ.15 లక్షల రూపాయలు జరిమానా విధించారు.


**జిల్లా నీటి యాజమాన్య సంస్థ - కృష్ణాజిల్లా, మచిలీపట్నం**

జాయింట్ కలెక్టర్ / ఛైర్మన్ డి.పి.సి., **/VB-G RAM-G /2026** వారి ఉత్తర్వులు

ఆర్.సి.నెం.52/ అనంత అరణ్య **/VB-G RAM-G /2026** తేది : 09-07-2026

**టెండరు ప్రకటన**

పని వివరములు :- **VB-G RAM-G /2026** ద్వారా కృష్ణాజిల్లా నీటి యాజమాన్య సంస్థకు Indent ప్రకారము వివిధ రకములైన మొక్కలు సరఫరా చేయుట - గురించి

విషయము :- ప్రభుత్వ నిబంధనలకు లోబడి అవసరమగు మొక్కలు సరఫరా చేయుటకు టెండర్స్ - కోరుట

| | |
|---|---|
| 1. టెండర్స్ స్వీకరణ ప్రారంభ తేది | : ది.09-07-2026 ఉదయం 10-00 గంటలకు |
| 2. టెండర్స్ అందజేయు కార్యాలయము | : **జిల్లా నీటి యాజమాన్య సంస్థ కార్యాలయము, కృష్ణా జిల్లా, మచిలీపట్నం** |
| 3. స్వీకరణ ఆఖరు తేది | : ది.10-07-2026 సాయంత్రం 4-00 గంటలకు |
| 4. టెండర్స్ తెరుచు తేది | : ది.13-07-2026 సాయంత్రం 4-00 గంటలకు |

సం // జాయింట్ కలెక్టర్ / ఛైర్మన్, D.P.C. కృష్ణా జిల్లా

**సంప్రదించవలసిన ఫోన్ నెం. 9100973941**


## 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం

- అధికారికంగా ప్రకటించిన కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ మంత్రి మన్సుక్ మాండవియా
- తెలంగాణను ఎంపిక చేయడం పట్ల హర్షం వ్యక్తం చేసిన మంత్రి వాకిటి శ్రీహరి
- తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం క్రీడల అభివృద్ధి కోసం చేస్తున్న కృషి దక్కిన ఫలితం

**హైదరాబాద్,జూలై 8 (వార్తాప్రభ) :** 2026లో నిర్వహించనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు తెలంగాణ ఆతిథ్యం దక్కడం పట్ల రాష్ట్ర క్రీడలు, యువజన సేవల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ ప్రభుత్వం క్రీడారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. రాష్ట్రంలో అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా క్రీడా మౌలిక సదుపాయాల కల్పన, యువ క్రీడాకారులకు ప్రోత్సాహం, క్రీడల విస్తరణ కోసం ప్రభుత్వం తీసుకుంటున్న చర్యల ఫలితంగానే తెలంగాణకు ఈ ప్రతిష్ఠాత్మక ఆతిథ్య అవకాశం లభించిందన్నారు.2026 ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణకు తెలంగాణను ఆతిథ్య రాష్ట్రంగా ఎంపిక చేసిన కేంద్ర ప్రభుత్వానికి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకు, కేంద్ర యువజన వ్యవహారాలు మరియు క్రీడల శాఖ మంత్రి మన్సుక్ మాండవియాలకు మంత్రి వాకిటి శ్రీహరి రాష్ట్ర ప్రజల తరపున హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## దివంగత వైఎస్సార్ కు ఘన నివాళి..



**కాకినాడ,జూలై 8 (వార్తాప్రభ) :** రూరల్ నియోజకవర్గ క్యాంపు కార్యాలయం నందు మరియు కాకినాడ రూరల్ మండలం వాకలపూడి గ్రామంలో స్వర్గీయ డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలకు మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ ఉమ్మడి విశాఖపట్నం మరియు విజయనగరం జిల్లాల రీజినల్ కో ఆర్డినేటర్ కురసాల కన్నబాబు ముఖ్య అతిథిగా హాజరై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలు వృద్ధాశ్రమాలకు వెళ్లి వృద్ధులకు ఫ్రూట్స్ మరియు బ్రెడ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఉందిలే మంచి కాలం ముందు ముందునా

### రాష్ట్ర వైసీపీ కార్యవర్గ సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి



**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని పుట్రేల గ్రామంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి కార్యక్రమంలో భాగంగా ఆయన విగ్రహానికి వైసీపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మద్దిరెడ్డి సూర్యనారాయణ రెడ్డి పూలదండలు వేసి నివాళులు అర్పించారు. రానున్నది అంతా మంచి కాలమే అని అధికారులు వైయస్సార్ ఆశీస్సులతో వైయస్ జగన్మోహన రెడ్డి సువర్ణ పాలనను మనమందరం చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో భారీ కేక్ కట్ చేసి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు డి దామోదర రెడ్డి, మాజీ సర్పంచ్ స్వాతి ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు కార్యకర్తలు సానుభూతిపరులు పాల్గొన్నారు.

## కలగర గ్రామంలో వైఎస్ఆర్ జయంతి



**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని కలగర గ్రామంలో వైయస్సార్ జయంతి ఉత్సవాలను తిరువూరు నియోజకవర్గ యూత్ అధ్యక్షులు దేశ రెడ్డి శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలదండలు వేసి అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు నారగాని నాగేశ్వరరావు, సొసైటీ మాజీ అధ్యక్షులు భీమిరెడ్డి వెంకటరెడ్డి, ఎన్ శ్రీనివాసరావు కే కృష్ణారెడ్డి టీ రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా నివాళులర్పించిన నరసాపురం వైసీపీ నేతలు



**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని నరసాపురం గ్రామంలో వైఎస్ఆర్ సర్కిల్ వద్ద వైయస్సార్ జయంతి సందర్భంగా వైసీపీ జిల్లా యూత్ కార్యదర్శి చింతల ప్రసాదరెడ్డి ఆధ్వర్యంలో జయంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహాలకు సుగంధ పరిమళాలు వెదజల్లే పుల్లదండలను వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతల భాస్కర రెడ్డి, అల్లు చెన్నారెడ్డి, పి అశోక్, మిద్దె భాస్కరరావు, మోహన్ రెడ్డి పి జగన్మోహనరెడ్డి, పి వీర రాఘవరెడ్డి, కంచర్ల వెంకటరత్నం, మిద్దె మల్లికార్జునరావు సిహెచ్ రామిరెడ్డి, సుబ్బారావు తదితరులు ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి కేకు స్వీట్లు పంపిణీ చేశారు.

## సింగరాయపాలెం విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**పెడన,జూలై 8 (వార్తాప్రభ) :** పెడన మండలం సింగరాయపాలెం గ్రామంలో జరుగుతున్న నూతన శ్రీ శ్రీ శ్రీ కోదండ రామాలయ ప్రారంభ మరియు విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో శాసనసభ్యులు కాగిత కృష్ణప్రసాద్ పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సలపాటి ప్రసాద్ భక్తులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మైలవరం లో వైయస్ఆర్ 77వ జయంతి

### ● వైయస్ఆర్ కి నివాళులర్పించిన నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ నాయకులు



**మైలవరం,జూలై 8 (వార్తాప్రభ) :** మైలవరం నియోజకవర్గ కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వై యస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.మైలవరం పట్టణంలోని మూడు బొమ్మల సెంటర్ నందు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పూల మాలతో ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం కేక్ కట్ చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి గా ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, ఆ పథకాలు ఇప్పటికి ప్రజల హృదయాలలో మెదులుతూనే ఉన్నాయని నాయకులు తెలిపారు.రాష్ట్రంలో రైతు రుణమాఫీ, ఫీజు రిబర్స్మెంట్,ఆరోగ్యశ్రీ ,108, ఉచిత విద్యుత్ వంటి పథకాలతో పాటు అనేక సంక్షేమ పథకాలతో ప్రజాపాలన అందించిన గొప్ప నేత వైయస్ఆర్ అని కొనియాడినారు. కేంద్ర, రాష్ట్రం లో కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే మరలా అటువంటి అభివృద్ధి సాధ్యమని ప్రజలు అభిప్రాయపడుతున్నారన్నారు.ఈ కార్యక్ర మం లో పార్టీ జిల్లా మాజీ ఉపాధ్యక్షులు శీలం రామకృష్ణ, బ్లాక్ వన్ అధ్యక్షులు దోసపాటి గిరిధర్ కుమార్, మండల అధ్యక్షులు పిట్టల నాగేశ్వరావు , టౌన్ అధ్యక్షులు అన్నవరపు దుర్గారావు, బీసీ సెల్ నాయకులు మసనం సుధాకర్ సీనియర్ నాయకులు శీలం వెంకటరెడ్డి, శ్రీను,వెంకట్రావు నాగేశ్వరరావు, మధు తదితర నాయకులు పాల్గొన్నారు.

# జననేత వైయస్సార్ 77వ జయంతి వేడుకలు



**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలోని తాతకుంట్ల మిట్టగూడెం గ్రామంలో వైసిపి గ్రామ పార్టీ అధ్యక్షుడు షేక్ కాలేషా ఆధ్వర్యంలో 77వ వైయస్సార్ జయంతి వేడుకల కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పలువురు వైసీపీ పెద్దలు వైయస్ఆర్ విగ్రహానికి పూలదండలు వేసి నివాళులర్పించారు. అధికార ప్రతినిధి ముంగా జయరాజు మాట్లాడుతూ వైయస్ రాజశేఖర రెడ్డి 1978 సంవత్సరంలో తొలిసారిగా పులివెందుల శాసనసభ సభ్యుడిగా అడుగు పెట్టారు అని 6సార్లు పులివెందుల శాసనసభ్యులుగా 4 సార్లు కడప పార్లమెంటు సభ్యులుగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఓటమి ఎరుగని నాయకుడిగా ప్రజల గుండెలలో చిరస్థాయిగా మరపురాని మరువలేని మహోన్నత వ్యక్తిగా నిలిచారు అని ఆయన తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఇంజనీర్ మేడ శ్రీనివాసరావు జిల్లా నాయకులు, కట్టా ప్రసాద్, కొక్కిరిగడ్డ వెంకన్న, కె విష్ణు, శ్రీరాములు, ఏ.రాజేష్ టి.వెంకటేష్,రత్నం చైతన్య మేడా రామారావు, మేడా కుమార్, షేక్ బుజ్జి, జువ్వన బోయిన అశోక్, తదితరులు ఘన నివాళులర్పించారు.

# ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులతో భయపెట్టిస్తారా..

### ●ఎమ్మెల్యే నానాజీ మాటలను ఖండిస్తున్నాం ●కూటమి నాయకులకు ఒక న్యాయం, ప్రజలకు మరో న్యాయమా ● జెబిపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, న్యాయవాది జగ్గారపు మల్లికార్జున




**కాకినాడ భానుగుడి,జూలై 8 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే కేసులతో భయపెట్టిస్తున్నారని ప్రభుత్వంలో ఉండే నాయకులకు ఒక న్యాయము సాధారణ ప్రజలకు మరో న్యాయమా అంటూ కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ జై భీమ్ రావు భారత పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ప్రముఖ న్యాయవాది జగ్గారపు మల్లికార్జున విమర్శించారు. బుధవారం కాకినాడ జిల్లా జై భీమ్ రావు భారత పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో మల్లికార్జున మాట్లాడుతూ గత రెండేళ్లుగా కూటమి ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న వారిపై అక్రమ కేసులు బనాయించి వారిని తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని ప్రశ్న రావణ్ కేసును తాను పిఠాపురంలో స్వయంగా చూడడం జరిగిందని, తమ అధినేత జడ శ్రావణ్ కుమార్ రాకతో పిఠాపురం, సర్పవరం మరియు మచిలీపట్నం పోలీస్ స్టేషన్లో ప్రశ్న రావణ్ కు బెయిల్ మంజూరు కావడంతో కూటమి ప్రభుత్వానికి నిద్రలేకుండా పోయిందన్నారు. జూన్ 28వ తేదీన ఏలూరులో జై భీమ్ రావు భారత పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రైస్తవుల సమర శంఖారావం సభకు ప్రశ్న రావన్ను ముఖ్యఅతిథిగా పిలవడం జరిగిందని, ప్రశ్న రావణ్ కొత్తగా ఏ మాటలు మాట్లాడలేదని ఉప ముఖ్యమంత్రి అన్న మాటలానే సభలో ప్రశ్న రావణ్ ప్రస్తావించడం జరిగిందని ప్రశ్నా రావణ్ పై కేసులు పెట్టిన పోలీసులు ఉప ముఖ్యమంత్రి పై ఎందుకు కేసులు కట్టడం లేదని ప్రశ్నించారు. గత వారం రోజుల్లో జరిగిన ప్రశ్న రావానికి సంబంధించి అన్ని ఘటనలు రాష్ట్ర ప్రజలు చూశారని, ప్రశ్న రావణ్ పై ఎన్ని అక్రమ కేసులు బనాయించి పోలీస్ స్టేషన్లో చుట్టూ కూటమి ప్రభుత్వం ఎలా చెప్పిందో రాష్ట్ర ప్రజలు గమనించారన్నారు. సోషల్ మీడియాలో మాట్లాడిన మాటలకు కేసులు బెల్ వచ్చే విధంగా ఉన్నాయి కాబట్టి ఉప చట్టం పెట్టి ప్రశ్న రావణ్ ను రిమాండ్ కు తరలించడం జరిగిందన్నారు. కాకినాడ రూరల్ ఎమ్మెల్యే 19 నానాజీ మాట్లాడిన భాష పై ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు స్పందించరు గాని మిగతా వ్యక్తులు ఎవరైనా తనను విమర్శిస్తే వెంటనే కేసులు నమోదు చేసే వ్యక్తిత్వం గల వ్యక్తి పవన్ కళ్యాణ్ అని, మాజీ ముఖ్యమంత్రి జగన్ పై నా కొడకా, బంచాత్ అన్న ఎమ్మెల్యే నానాజీ పై ఇప్పటివరకు ఎటువంటి కేసులు నమోదు చేయలేదని అటువంటి వ్యాఖ్యలపై ఉప ముఖ్యమంత్రి కానీ ముఖ్యమంత్రి గానీ స్పందించకపోవడం రాష్ట్ర ప్రజలు గమనిస్తున్నారు. ప్రజా నాయకులుగా చెప్పుకుంటున్న ఎమ్మెల్యే నానాజీ నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడాలని తమ అధినేత జడ శ్రావణ్ కుమార్ ను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే నానాజీకి లేదన్నారు. మీరు మాట్లాడితే నీతులు మేము మాట్లాడితే బూతులు అన్న విధంగా ఉప ముఖ్యమంత్రి వ్యవహరిస్తున్నారని, జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ ఒక మహిళను రోడ్లమీద హింసలకు గురి చేస్తే ఆ సంఘటనలు ఇప్పటికీ ఉపముఖ్యం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ కు కనబడకపోవడం శోచనీయమన్నారు. సర్పవరంలో పోలీసు వాహనాలపై పోలీసులపై దాడులు జరిగితే ఎప్పటి వరకు జనసైనికులపై కేసులు నమోదు చేయలేదని దీనిపై సర్పవరం పోలీసులు స్పందించాలని హితవు పలికారు. గోవా బీచ్ లాగా వైజాగ్ బీచ్ ను చేయడం అర్థరహితమని, బీచ్లు దగ్గర మందు షాపులు పెట్టాలని ఆలోచనలను ప్రభుత్వం విరమించుకోవాలన్నారు. ఆ రాష్ట్రం ఏ రాష్ట్రం అని చెప్పుకునే విధంగా కాకుండా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని చూసి నేర్చుకోండి అనే స్థాయికి నాయకులు రావాలన్నారు. రాజ్యాంగబద్ధ పదవిలో ఉన్న రఘురామకృష్ణంరాజు రూ.3,700 కోట్ల రూపాయలు బ్యాంకులకు ఎగ్గొట్టి, బాధ్యతయుతమైన పదవిలో ఉండి ఎదుటివారికి నీతులు చెప్తే చెల్లవన్నారు. ఈ రాష్ట్రంలో అసలు ప్రతిపక్షం ఉందో లేదో తెలియడం లేదని రాష్ట్ర ప్రజలు 11మంది వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యేలను గెలిపిస్తే వారు అసెంబ్లీకి వెళ్లి సమస్యలపై పోరాటం చేయకుండా సోషల్ మీడియాలో పోస్టులు పెడుతూ కాలయాపన చేస్తున్నారన్నారు. ప్రధాన ప్రతిపక్షమైన వాలు పనిచేయకపోవడంతో కూటమి ప్రభుత్వానికి మరింత బలం చేకూరుతుందని, ప్రశ్నించవలసిన ప్రతిపక్షం ప్రశ్నించకుండా మౌనంగా ఉండటం వలన కూటమి ప్రభుత్వం ఆడిందే ఆట పాడిందే పాటగా వ్యవహరిస్తున్నారన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మేము చేసిన విమర్శలను స్వీకరించి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో జై భీమ్ రావు భారత పార్టీ మరింత పోరాటం చేయబోతుందన్నారు.

# వైసీపీ కేంద్ర కార్యాలయంలో డాక్టర్ వై ఎస్ ఆర్ 77వ జన్మదినోత్సవ వేడుకలు

### పాల్గొన్న జోన్ 3 వర్కింగ్ ప్రెసిడెంట్ మైలా రత్నకుమారి



**విజయవాడ,జూలై 8 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి పేద వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జన్మదిన వేడుకలు తాడేపల్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సెంట్రల్ ఆఫీసులో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో వైసీపీ జోన్ 3 వర్కింగ్ ప్రెసిడెంట్ పెడన నియోజకవర్గం కృత్తివెన్ను మండల జడ్పీటీసీ మైలా రత్నకుమారి కూడా పాల్గొన్నారు. ఆ మహానేత ముఖ్యమంత్రిగా పరిపాలన చేస్తున్న కాలంలో తాను మండల పరిషత్ అధ్యక్షురాలిగా పనిచేయడం మరింత ఆనందాన్ని కలిగిస్తుందని ఆమె అన్నారు ఆయన భౌతికంగా మన మధ్య లేనప్పటికి అభివృద్ధి ఫలాలు సంక్షేమ కార్యక్రమాలు మన ముందు దర్శనం ఇస్తూనే ఉన్నాయని కొనియాడారు.ముఖ్యమంత్రి అంటే రాజశేఖర్ రెడ్డి అనే పదం ప్రతి నోటి వెంట ఇప్పటికీ వస్తూనే ఉంది అంటే ఆయన చేసిన సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలకు నిదర్శనంగా చెప్పుకోవచ్చున్నారు ఆ మహనీయుని బాటలోనే ఆయన తనయుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి తండ్రి ఒక అడుగు ముందుకు వేస్తే నేను రెండు అడుగుల ముందుకు వేస్తాను అంటూ పేద వర్గాల అభ్యున్నతికై నిరంతరం కృషి చేస్తూనే ఉన్నారు. కుల మతాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా పరిపాలన సాగించిన వైయస్ జగన్మోహన్ రెడ్డి కి తండ్రి దూరమైన మేమంతా ఆయన వెంటే ఉంటామని రత్నకుమారి అన్నారు.

# పోషకాహారంతోనే విద్యార్థుల ఆరోగ్య భవిష్యత్తుకు పునాది

### ● పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం నాణ్యతలో రాజీ ప్రసక్తే లేదు ● ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకోండి ● జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీషా



**పెనుగంచిప్రోలు, జూలై 8 (వార్తాప్రభ) :**విద్యార్థులకు అందించే పోషకాహారమే వారి ఆరోగ్యవంతమైన భవిష్యత్‌కు బలమైన పునాదిగా నిలుస్తుందని, పాఠశాలల్లో అమలవుతున్న మధ్యాహ్న భోజన పథకం నాణ్యతలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీకి తావు ఉండరాదని ఎన్ టి ఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీషా అన్నారు.బుధవారం పెనుగంచిప్రోలులో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, మెనూ ప్రకారం ఆహారం అందిస్తున్నారా లేదా, వంటశాల పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, వంట సరుకుల నిల్వ విధానం, వంట ప్రక్రియ తదితర అంశాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. విద్యార్థులకు ప్రతిరోజూ వేడివేడిగా, పరిశుభ్రంగా, పోషకాహార విలువలు కలిగిన భోజనం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. వంటశాలలు పరిశుభ్రంగా ఉండటంతో పాటు ఆహార పదార్థాల నాణ్యతపై నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. అనంతరం విద్యార్థులతో కలెక్టర్ మమేకమై వారి చదువులు, మధ్యాహ్న భోజనం నాణ్యత, పాఠశాలలో సౌకర్యాలపై ఆరా తీశారు. ప్రభుత్వం విద్యార్థుల కోసం అందిస్తున్న విద్యా, సంక్షేమ పథకాలు, మౌలిక సదుపాయాలను సద్వినియోగం చేసుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని కలెక్టర్ లక్ష్మీషా సూచించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు జలజ.. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## అనారోగ్య బాధితులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా కూటమి ప్రభుత్వం



**హనుమాన్ జంక్షన్,జూలై 8 (వార్తాప్రభ) :** బాపులపాడు మండలం రేమల్లె గ్రామానికి చెందిన మాలవతు రాంబాబు, బాణావతు చంటి, తొమ్మండ్రు శ్రీనివాసరావు లు అనారోగ్యానికి గురికాగా, వారి వైద్య చికిత్స కోసం గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కృషితో ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా మంజూరైన చెక్కులు, ఎల్ఓసీలు ను మంగళవారం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా రేమల్లె గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు కొల్లూరు చంద్రకాంత్, ప్రధాన కార్యదర్శి ఈడే నారాయణ లబ్ధిదారులకు చెక్కులు, ఎల్ఓసీలు అందజేసి, ప్రజల ఆరోగ్య సంక్షేమానికి అండగా నిలుస్తున్న కూటమి ప్రభుత్వం, ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు కి లబ్ధిదారుల తరఫున కృతజ్ఞతలు తెలిపారు.

## అచ్చయ్య వారి పాలెం క్యాన్సర్ బాధిత బాలుడికి 30 వేలు అందజేత



**పెడన,జూలై 8 (వార్తాప్రభ) :** పెడన మండలం ఆచయ్యవారి పాలెం గ్రామం లోని కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కానూరు హై స్కూల్ స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో పిప్పళ్ల మౌనిక కుమారుడు పిప్పళ్ళ శివ కార్తిక్ కు 30 వేల రూపాయలను అందచేశారు.పిప్పళ్ల శివ కార్తిక్ వయస్సు 6 సంవత్సరాలు. ఈ విద్యార్థి గత కొంతకాలంగా క్యాన్సర్ అనే వ్యాధితో బాధ పడుతున్నాడు. ఈ బాధను చూసి చలించిన పదవ తరగతి 2016 బ్యాచ్ కి చెందిన 20 మంది విద్యార్థులు 20 వేల రూపాయలు,గోపు సత్యనారాయణ గారు 10 వేల రూపాయలు అందరూ కలిసి వైద్య ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయలు అందచేశారు. క్యాన్సర్ లాంటి వ్యాధితో బాధ పడుతున్న కుటుంబానికి మేము అండగా ఉంటామని పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వపు విద్యార్థులు తెలిపారు ఈ కార్యక్రమంలో బొలిశెట్టి నాని వీర చిన్న గమ్మిడి శ్రీనివాసరావు మరుబోయిన శంకర్ మరుబోయిన శ్రీనివాసరావు సిద్దిరెడ్డి కొండ, పదవ తరగతి 2016బ్యాచ్ విద్యార్థులు హై స్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## ఉత్తమ బోధనతో ఆయుష్ అత్యుత్తమ ఉద్యోగాలు సాధించవచ్చు

### ● కె.వి.ఆర్ విద్యాసంస్థల అధినేత కె.వి.ఆర్



**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండలంలో కె.వి.ఆర్ జూనియర్ అండ్ ఒకేషనల్ కాలేజీ నందు ఏపీ ప్రభుత్వ యునాని వైద్యశాల ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో డాక్టర్ శశికళ( చాట్రాయ మండలం చిత్తపూరు) ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు ఆయుష్ యునాని వైద్య సలహాలను అందించారని సంస్థ కరస్పాండెంట్ కెవిఆర్ తెలియజేశారు. డాక్టర్ కే శశికళ విద్యార్థులు ఉద్దేశించి మాట్లాడుతూ యునాని వైద్యం అంటే గ్రీకు అరబిక్ సాంప్రదాయ వైద్య విధానం అని అంటే గ్రీస్ హిపోక్రేట్స్ గాలెన్ లాంటి గ్రీకు వైద్యుల సూత్రాలతో మొదలైన వైద్యమని వివరించారు. ప్రధాన సూత్రం ఏమిటంటే యునాని వైద్యం శరీరంలోని నాలుగు ప్రాథమిక రసాల సమతుల్యత మీద ఆధారపడి ఉంటుందని దీనిని ఆ క్లాత్ అంటారని చెప్పారు. దమ్ రక్తం వేడి –తేమ, బల్గం కఫం– చల్లని తేమ, సఫ్రా పిత్తం వేడి –పొడి, సౌదా నల్ల పిత్తం చల్లని– పొడి రసాల సంతులిత గురించి ఆమె వివరించారు. ఆయుర్వేదానికి యునాని వైద్యానికి మధ్య ఉన్న తేడా ఏమిటంటే యునాని గ్రీకు సిద్ధాంతం ఆధారంగా ఆయుర్వేదం త్రి దోషాలు ఆధారంగా పనిచేస్తుంది అని అన్నారు. మనదేశంలో ఆయుష్ మంత్రిత్వ శాఖ కింద గుర్తింపు ఉన్నదని చాలా ప్రభుత్వ కాలేజీలు హాస్పిటల్స్ ఉన్నాయని చెప్పారు. ఇంటర్ విద్య నుండే కె.వి.ఆర్ విద్యా సంస్థ అధినేత కె.వి.ఆర్ బైపీసీ ఎంపీసీ లతోపాటు ఒకేషనల్ కోర్సులను కూడా అందించటం పరిసర ప్రాంత మండలాల విద్యార్థిని విద్యార్థులకు మహోన్నత వరమని ఆమె తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందుల అందించారు. పట్టు శాలువాతో డాక్టర్ శశికళను కెవిఆర్ సంస్థ ఆధ్వర్యంలో సన్మానించారు.

## పెడన 5 వ వార్డులో 6.5 లక్షల పనులకు కాగిత సంఖుస్థాపన



**పెడన,జూలై 8 (వార్తాప్రభ) :** పెడన పట్టణ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్ అన్నారు. పెడన పట్టణంలోని 5వ వార్డులో రూ.4.5 లక్షల వ్యయంతో 85 మీటర్ల సీసీ రోడ్డు, రూ.2 లక్షలతో డ్రైనేజీ నిర్మాణ పనులకు పెడన శాసనసభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ బుధవారం శంకుస్థాపన చేసారు. పెడన పట్టణ అభివృద్ధే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరగని అభివృద్ధి పనులు నేడు ఈ ప్రభుత్వంలో వేగంగా జరుగుతున్నాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో మాజీ వైస్ చైర్మన్ పూలబాబు మాజీ ఇంచార్జ్ చైర్మన్ హన్ను యక్కల శ్యామలయ్య తదితరులు పాల్గొన్నారు

## జీడిమెట్ల విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవానికి కేయం. ప్రతాప్‌కు ఆహ్వానం

**ఆలయ కమిటీ ప్రతినిధుల ఆధ్వర్యంలో ఆహ్వాన పత్రిక అందజేత**
**మత్స్య పరిశ్రమ సహకార సంఘం నూతన చైర్మన్ చిలుకూరి కృష్ణ ముదిరాజ్‌కు కేఎం. ప్రతాప్ సత్కారం, శుభాకాంక్షలు**



**జీడిమెట్ల, జూలై 8, (వార్తాప్రభ) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని జీడిమెట్ల గ్రామంలో ఈ నెల 11-07-2026, శనివారం నాడు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించ తలపెట్టిన కట్ట మైసమ్మ, బంగారు మైసమ్మ, గంగమ్మ అమ్మవార్ల నూతన విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ (డిసిసి) మాజీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కేయం. ప్రతాప్‌కు అధికారిక ఆహ్వానం అందింది. ఆలయ కమిటీ ప్రతినిధులు బుధవారం నాడు ప్రతాప్‌ను మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ ఆధ్యాత్మిక మహోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి అమ్మవార్ల కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఇదే సమయంలో, జీడిమెట్ల గ్రామ మత్స్య పరిశ్రమ సహకార సంఘం నూతన చైర్మన్‌గా నూతనంగా ఎన్నికైన చిలుకూరి కృష్ణ ముదిరాజ్ కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు ప్రతాప్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కృష్ణ ముదిరాజ్‌ను ప్రతాప్ శాలువాతో ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి ప్రత్యేక అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. మత్స్యకారుల సంక్షేమానికి, సహకార సంఘం అభివృద్ధికి నూతన చైర్మన్ నిరంతరం కృషి చేయాలని ఆయన ఆకాంక్షించారు. చైర్మన్‌గా ఎన్నికైనందుకు కృష్ణ ముదిరాజ్‌కు ఆలయ కమిటీ సభ్యులు కూడా శుభాకాంక్షలు తెలిపారు. ఈ మర్యాదపూర్వక సమావేశంలో మరియు ఆహ్వాన కార్యక్రమాల్లో కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు గౌరిగే బాలప్ప, పి. మహిపాల్ రెడ్డి, బేకు శ్రీను, ఎం. వీరేష్, చిలుకూరి మల్లేష్‌లతో పాటు మత్స్యకార సంఘ ప్రతినిధులు, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం సోషల్ మీడియా నియంత్రణకు కఠినమైన చట్టాలు తీసుకురావాలి.

**చల్లపల్లి ప్రజా దర్బార్ లో ఎంఎల్ఏ మండలి బుద్ధప్రసాద్.**



**చల్లపల్లి: అవనిగడ్డ: జులై 8(వార్తాప్రభ ప్రతినిధి)**ప్రభుత్వం సోషల్ మీడియా నియంత్రణకు కఠినమైన చట్టాలు తీసుకురావాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ కోరారు. బుధవారం చల్లపల్లి మండల పరిషత్ కార్యాలయం వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ గ్రామాల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి 62 అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలు చూస్తుంటే, సామాజిక మాధ్యమాలు చేసే దురాగతాలు అన్నీ ఇన్ని కావన్నారు. సోషల్ మీడియా ద్వారా కొందరు సమాజాన్ని కకావికలం చేస్తున్న నేపథ్యంలో చట్టాలు కఠినతరం చేయాలన్నారు. సోషల్ మీడియా ద్వారా తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేసి ఇబ్బంది పెట్టే ప్రయత్నాలు చేసేవారు కారణంగా సోషల్ మీడియా ప్రమాదకారిగా మారిందన్నారు. ఏం మాట్లాడుతున్నారో? ఏం చేస్తున్నారో? అర్థం లేని విధంగా తెలుగు భాషలో లేని దుర్భాషలు ఉపయోగిస్తున్న తీరు బాధాకరం అన్నారు. సోషల్ మీడియాపై కఠినమైన చర్యలకు ఇప్పుడు అమలు చేస్తున్న చట్టాలు సరిపోవన్నారు. కఠినమైన చట్టాలు తీసుకువస్తే మినహా సోషల్ మీడియా దుష్ప్రచారాలను నిరోధించలేమన్నారు. లేకుంటే రెచ్చగొట్టే ప్రయత్నాలు జరుగుతూనే ఉంటాయన్నారు. కుల, మత విద్వేషాలు, లేనిపోని ఆరోపణలు సృష్టించే వారిని నిరోధించాలన్నారు. సోషల్ మీడియా దుష్ప్రచారాలతో నాయకులు అధికారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. సమాజాన్ని కకావికలం చేస్తూ, భేదభావాలు సృష్టించటంలో కొందరు ఇదే పనిలో ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం నియంత్రించాల్సిన బాధ్యత ఉందన్నారు. ఇప్పటికే పశ్చిమ బెంగాల్, తమిళనాడు రాష్ట్రాల్లో చట్టాలు కఠినతరం చేశారన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సోషల్ మీడియా నియంత్రణకు తగిన దృష్టి సారించాలని కోరారు. కఠినమైన చట్టాల రూపకల్పన లేకుంటే ఇలాంటి పరిస్థితి మరింత పెరిగి అవకాశం ఉందన్నారు. చింతలమడ రోడ్డు సమస్య అపరిష్కృతంగా మిగిలిపోవడానికి గత వైసీపీ ప్రభుత్వమే కారణం అని ఎమ్మెల్యే బుద్ధప్రసాద్ అన్నారు. గత టిడిపి ప్రభుత్వంలో ఏఐఐబీ బ్యాంకు నిధులు తెచ్చి విస్తృత అభివృద్ధి పనులు చేపడితే, వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే రివర్స్ టెండరింగ్ పేరుతో ఆయా పనులు అన్నిటిని నిలిపి వేయడంతో చింతలమడ రోడ్డు, వంతెన నిర్మాణం సహా, అనేక అభివృద్ధి పనులు నిలిచి పోవటానికి, ఐదేళ్లు ముందుకు సాగకపోవటానికి వైసీపీ ప్రభుత్వ విధానాలే ప్రధాన కారణం అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి ఆయా పనులు పట్టాలు ఎక్కించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రజలు గ్రామాల్లో ఎలాంటి సమస్య ఉన్నా నిర్భయంగా ప్రజా దర్బార్ దృష్టికి తీసుకు రావాలని ఎమ్మెల్యే సూచించారు. అంతేకాని వాట్సాప్ ద్వారా తప్పుడు సమాచారం వ్యాప్తి చేయటం సమంజసం కాదన్నారు. ప్రజా దర్బార్ ద్వారా పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్క సమస్య పరిష్కారం చేస్తున్నట్లు తెలిపారు. గత ప్రజాదర్బార్ కార్యక్రమం లో 92 అర్జీలు రాగా 90 పరిష్కారం అయ్యాయని రెండు అర్జీలు రీ ఓపెన్ అయ్యాయని అవి కూడా పరిష్కారం అవుతాయన్నారు. రాబోయే వీబీజీ రాంజీ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో తారు రోడ్ల నిర్మాణానికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఎల్-నీనో ప్రభావంతో యూరప్ దేశాలలో అధిక వేడి తో పరిస్థితి దారుణంగా ఉందన్నారు. ఈ ప్రభావంతో వర్షాభావ పరిస్థితి నేపథ్యంలో రైతులకు రక్షించుకునేందుకు నీటిసంఘాల సహకారంతో సాగునీటిని క్రమపద్ధతిలో అందిస్తామన్నారు. గ్రామాలకు ప్రత్యేక అధికారులు ప్రతి ఒక్కరూ బాధ్యతగా పని చేయాలని సూచించారు. కార్యక్రమంలో నియోజకవర్గ ప్రత్యేక అధికారి పెనుమూడి సాయిబాబు, తహసీల్దార్ ద్రోణవల్లి వనజాక్షి, ఎంపీడీఓ ఎంఎం ఆనందకుమారి, డిసి చైర్మన్ నిడమానూరి దిలీప్ కుమార్, ఏఎంసీ చైర్మన్ తోట కనకదుర్గ, ఎంపీపీ కోట విజయ రాధిక, వైస్ ఎంపీపీలు మోర్ల రాంబాబు, పిట్టి వెంకటేశ్వరమ్మ, స్టేట్ కార్పొరేషన్ల డైరెక్టర్లు పైడిపాముల కృష్ణకుమారి, బోలెం నాగమణి, పైడిపాముల స్వప్న, పీఏసీఎస్ చైర్మన్లు యార్లగడ్డ లంకబాబు, బొందలపాటి వీరబాబు, యార్లగడ్డ శ్రీనివాసరావు లతో పాటు పలువురు నాయకులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కాలం చెల్లిన వస్తువులు అమ్మకాలు?

- కల్తీ నిత్యవసర వస్తువులకు కళ్లెం పడిన?
- కనిపించని ఫుడ్ సేఫ్టీ అధికారులు?



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా** జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి) కొత్తగూడెం కార్పొరేషన్ 22 వా డివిజన్లో సూపర్ మార్కెట్‌కిరాణా దుకాణాల్లో కాలం చెల్లిన (ఎక్స్‌పైర్ అయిన) వస్తువులు కల్తీ నిత్యవసర వస్తువులు అమ్మకాలు జరుగుతున్నాయి వినియోగదారుల ఆరోగ్యానికి ఇది తీవ్ర హాని కలిగిస్తుందని చాలా షాపుల్లో తెలియక లేదా కావాలనే ఇలాంటివి సుజాతనగర్ కిరాణా సూపర్ మార్కెట్ షాపులలో అమ్ముతున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి

**ఆహార పదార్థాలు వస్తువులు యదేచ్ఛగా అమ్మకాలు** కొనసాగుతున్నాయి అధికారుల నిఘా కొరవడడం గ్రామీణ ప్రాంత ప్రజలకు అవగాహన లేకపోవడం కొందరు వ్యాపారులు అమాయక ప్రజలకు కల్తీ నిత్యవసర సరుకులతో పాటు ఇతర వస్తువులను అమ్ముతున్నారట? వివిధ కిరాణా షాపుల్లో సూపర్ మార్కెట్లలో తదితర వాటిల్లో నిత్యవసర వస్తువులను నాణ్యతలేనివి గడువు తీరినవి అంటగట్టేస్తున్నారని ప్రజలు వాపోతున్నారు

**ఆహార భద్రత అధికారుల జాడ కరవు :** నిత్యం తనిఖీలు చేసి వినియోగదారులకు నాణ్యమైన, కల్తీ లేని సరకులు అందేలా చర్యలు చేపట్టాల్సిన ఆహార భద్రత అధికారుల జాడ సుజాతనగర్లో కరవైంది వినియోగదారులు ఫిర్యాదు చేసినా చర్యలు చేపట్టడంలో జాప్యం జరుగుతోంది. పలు చోట్ల మొక్కుబడి చర్యలతో మమ అనిపిస్తున్నారనే ఆరోపణలు సైతం వస్తున్నాయి. పర్యవేక్షించాల్సిన అధికార యంత్రాంగం ఏం చేస్తుందని మామూళ్ల మత్తులో తుగుతున్నారా? అని సందేహాలు వ్యక్తం అవుతున్నాయి

**ఈమధ్య వినిపిస్తున్న మాట** అందాల్సిన ముడుపులు అందకపోవడంతో ఒకరిద్దరి షాపులపై తనకి చేశారట ఇది ప్రజల నోట మాట

## సికింద్రాబాద్ తరహాలో లింగంపల్లి రైల్వే స్టేషన్ అభివృద్ధి పరచండి

- పలు సూపర్ ఫాస్ట్, ఎక్స్ ప్రెస్ ట్రైన్ లకు స్టాఫ్ ఇవ్వండి.
- రైల్వే అధికారులకు బిజెపి నేత రవికుమార్ యాదవ్ వినతి.



**శేరిలింగంపల్లి,జూలై 8 (వార్తాప్రభ):**ంగంపల్లి రైల్వే స్టేషన్‌లో గోదావరి ఎక్స్‌ప్రెస్, రాజధాని ఎక్స్‌ప్రెస్, సికింద్రాబాద్--హిసార్ ఎక్స్‌ప్రెస్‌తో పాటు పలు ప్రధాన రైళ్లకు స్టాప్ కల్పించాలని,హిసార్ వీక్లీ ఎక్స్‌ప్రెస్‌ను డైలీ సర్వీసుగా మార్చాలని, స్టేషన్‌ను సికింద్రాబాద్ తరహాలో జంక్షన్‌గా అభివృద్ధి చేయాలని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ కోరారు. చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి చొరవతో దక్షిణ మధ్య రైల్వే ముఖ్య ప్రజా సంబంధాల అధికారి ఏ. శ్రీధర్,డిప్యూటీ జనరల్ మేనేజర్ కిరణ్ కుమార్‌లను కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పశ్చిమ హైదరాబాద్‌లో ఐటీ సంస్థలు, భారీ నివాస సముదాయాలు వేగంగా పెరుగుతున్నాయని, శేరిలింగంపల్లి పరిసర ప్రాంతాల్లో 30 నుంచి 40 లక్షల మంది నివసిస్తున్నారని తెలిపారు. ప్రయాణికుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని లింగంపల్లి రైల్వే స్టేషన్‌లో ప్రధాన రైళ్లకు స్టాప్‌లు కల్పించడం, హిసార్ ఎక్స్‌ప్రెస్‌ను రోజువారీ సర్వీసుగా మార్చడం, స్టేషన్‌ను జంక్షన్‌గా అభివృద్ధి చేయడం అవసరమని పేర్కొన్నారు. వినతిపై రైల్వే అధికారులు సానుకూలంగా స్పందించారని, సాధ్యమైన మేర చర్యలు తీసుకునేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో లింగంపల్లి కంటెస్టెడ్ కార్పొరేటర్ ఎల్లేష్, జలంధర్ రెడ్డి, రాంబాబు, బాలాజీ, అశోక్ పారికర్, దొరబాబు, సుందర్ లాల్, కృష్ణమూర్తి, అజయ్ గుప్తా, రాజేంద్ర కుమార్ తివారి, వినోద్ కుమార్ జోషి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ కట్ట మైసమ్మ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్

**పాల్గొన్న బీసీ ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు భేరి రామచందర్ యాదవ్**





**హైదరాబాద్,** జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)ఊరిటీ వెంకట్రావు జన్మదినాన్ని పురస్కరించుకొని మరియు శేరిలింగంపల్లి నియోజక వర్గం పరిధిలోని తారా నగర్ శివాజీ నగర్ వీకర్ సెక్షన్ కాలనీలో గల శ్రీ కట్ట మైసమ్మ దేవాలయం 12వ వార్షికోత్సవం సందర్భంగా ప్రత్యేక హోమాలు పూజలు నిర్వహించారు. అన్నప్రసాదాలు కార్యక్రమాలు నిర్వహించారు. పూజా కార్యక్రమంలో పాల్గొని ఊరిటీ వెంకటేశ్వరరావు కి శుభాకాంక్షలు తెలిపారు. యాదవ, కురుమ కార్పొరేషన్ చైర్మన్ మారబోయిన రఘునాథ్ యాదవ్, బి.సి.నేత భేరి రామచంద్ర యాదవ్ లు కట్ట మైసమ్మ అమ్మవారి కరుణాకటాక్షాలు నిండుగా ఉండాలని నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఇంకా ప్రజలకు సేవ చేయాలని మనస్పూర్తిగా అమ్మవారిని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ వీరేశం గౌడ్, బిల్డర్ రాఘవరావు, కుశాల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, బీసీ నాయకులు సుధాకర్, మరియు పెద్ద త్తున ప్రజా ప్రతినిధులు మహిళా సోదరులు యువజన నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా అయ్యప్ప స్వామి 11వ వార్షికోత్సవ వేడుకలు.

- శరణు ఘోషతో మారుమోగిన... బాలాజీ నగర్ అయ్యప్ప దేవాలయం.
- తత్వ మసి ఆరాధనలో అయ్యప్ప భక్తులు.
- ఆలయ కమిటీ చైర్మన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా

**జవహర్ నగర్ జులై 8: (వార్తా ప్రభ)**పల్లి కట్టు శబరిమలకు కళ్ళుం, ముళ్ళుం, కాలికి మెట్టె స్వామియే అయ్యప్ప అంటూ శరణు ఘోషతో బాలాజీ నగర్ లోని అయ్యప్ప స్వామి దేవాలయం మార్మోగింది. మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని కీసర సర్కిల్ జవహర్ నగర్ పరిధిలోని బాలాజీ నగర్ లో ఘనంగా అయ్యప్ప స్వామి 11వ వార్షికోత్సవ వేడుకలు ఆలయ చైర్మన్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో బుధవారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ



వేడుకలకు జవహర్ నగర్ పరిధిలోని భక్తులు నాయకులు, బాలాజీ నగర్ లో కొలువైన శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ 11 వ వార్షికోత్సవ వేడుకలకు స్వామివారి దేవాలయం నిత్య అలంకరణలతో దేదీప్యమానంగా వెలుగొందుతూ కన్నుల పండుగ వార్షికోత్సవ వేడుకలు జరిగాయి. పత్యేక పూజలు హోమాలు: శ్రీ అయ్యప్ప స్వామి 11వ వార్షికోత్సవం సందర్భంగా బుధవారం తెల్లవారుజాము నుంచి ఆలయంలో విశేష పూజా కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. మొదటగా గణపతి హోమం మొదలు కాగా స్వామివారికి ఘనంగా అభిషేకాలు హోమాలు నిర్వహించారు. విద్యుత్ దీపాల రంగురంగుల అలంకరణలతో అయ్యప్ప దేవాలయం పుష్పాలతో శోభాయామానంగా అలంకరించడంతో భక్తులు భక్తి గీతాలతో ఆలయ ప్రాంగణం మారు మోగింది.

**ప్రత్యేక భజన బృందం:** అయ్యప్ప స్వామి 11వ వార్షికోత్సవానికి ప్రత్యేక ఆకర్షణగా సదాచారి భజన బృందం అయ్యప్ప గానామృతాలతో, అయ్యప్ప నృత్యాలతో అత్యంతం దేవాలయ ప్రాంగణం మారుమోగుతూ గురు స్వామి సదాచారి ఆలపించిన భక్తి గీతాలు భక్తులను ఆకట్టుకున్నాయి. అన్న ప్రసాద వితరణ: అయ్యప్ప స్వామి పూజ కార్యక్రమాల అనంతరం ఆలయానికి విచ్చేసిన అయ్యప్ప స్వామి భక్తులకు కమిటీ సభ్యులు భారీ ఎత్తున అన్నప్రసాద (బిక్ష) వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు. వేలాది మంది భక్తులు అన్నప్రసాదాన్ని స్వీకరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ జవహర్ నగర్ మాజీ డిప్యూటీ మేయర్ రెడ్డి శెట్టి శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ అయ్యప్ప స్వామి ఆశీస్సులతో జవహర్ నగర్ ప్రజలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నామని తెలిపారు. ప్రతి ఏటా ఈ వార్షికోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నామని కాలనీవాసులు భక్తుల సహకారంతో ఈ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి మాజీ సర్పంచ్ కారింగుల శంకర్ గౌడ్, మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్, నాయకులు మేకల అయ్యప్ప , దేవేందర్ రెడ్డి, నరిశెట్టి కిరణ్ కుమార్ రెడ్డి, శెట్టి మహేష్ గుప్తా, జమాల్పూర్ నవీన్ కుమార్, కోట్ల చెన్నారెడ్డి, శ్రీమన్నారాయణ, గుండా బిక్షపతి, సింగారం సంతోష్ గౌడ్, సుధాకర్ గౌడ్, పూజారి రాజు, కోట శ్రీనాథ్, సింగన బాల్రాజ్ పటేల్, రెడ్డి శెట్టి పాండురంగం, నరేష్ గురు స్వామి, సిద్దేశ్వర గురుస్వామి, బూడిద వెంకటేష్, బోయిన్పల్లి నరసింహ, శ్రీశైలం గురుస్వామి, రాజశేఖర్ చారి, ప్రత్యేక భజన బృందం సదాచారి గురుస్వామి, రమేష్, మల్కారం రమేష్, పివిఎం బ్రదర్స్, అశోక్ గుప్తా, సూడి మహేందర్, యానం కృష్ణ, సింగారం అనిల్ గౌడ్, కొండలు ముదిరాజ్, భార్గవ్ రామ్, సంతోష్ గౌడ్, మహిళా భక్తులు, కాలనీవాసులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వార్తా ప్రభ

# హైదరాబాద్

## వరద ముప్పుకు శాశ్వత పరిష్కారం కోసం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటాం.

**-ఎమ్మెల్యే అరికపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి,జూలై 8 (వార్తాప్రభ):**హఫీజ్‌పేట్ డివిజన్ పరిధిలోని జనప్రియ నగర్‌లో నెలకొన్న వరద నీటి కాల్వ ఔట్‌లెట్ సమస్యను పీఏసీ చైర్మన్ అరెకపూడి గాంధీ సిఎంసీ ఇంజినీరింగ్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా గాంధీ మాట్లాడుతూ,జనప్రియ నగర్‌లో వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపడతామని తెలిపారు. కైదమ్మకుంట చెరువు ఔట్‌లెట్ నుంచి వచ్చే నీటి ప్రవాహాన్ని పరిగణనలోకి తీసుకుని శాస్త్రీయ ప్రణాళికతో వరద నీటి కాల్వ నిర్మాణ పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. పనులు నాణ్యత ప్రమాణాలతో, జాప్యం లేకుండా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తామని,శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని అరెకపూడి గాంధీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సిఎంసీ ఇంజినీరింగ్ అధికారులు, స్థానిక నాయకులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఓటుతోనే... ప్రజాస్వామ్యంలో విలువ

**మాజీ కార్పొరేటర్ జిట్టా శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి.**



**జవహర్ నగర్, జులై 8:(వార్తా ప్రభ)**ఓటుతోనే ప్రజాస్వామ్యంలో విలువ పెరుగుతోందని, ప్రజలెవరూ తమఓటుహక్కును కోల్పోవద్దని మాజీ కార్పొరేటర్ జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి అన్నారు. సమగ్ర ఓటరునమోదు కార్యక్రమాన్ని పురస్కరించుకొని మాజీ కార్పొరేటర్ జిట్టా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డిఆధ్వర్యంలో బుధవారం చంద్రపురికాలనీ డివిజన్లో ఓటర్లకు అవగాహన కార్యక్రమంనిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీవాణిశ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఓటరు జాబితాలోతప్పుఒప్పులు ఉండే సరిచూసుకోవాలని, ఎన్యూమరేషన్ ఫారాలు నింపి బీఎల్వోలనుఅందజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఏఎస్ పేటలో ఘనంగా వైఎస్సార్ జయంతి వేడుకలు







**అనుమసముద్రంపేట జూలై 08 (వార్తాప్రభ)** ఏ.ఎస్.పేట లోని బస్టాండ్ సెంటర్ లో దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఏ.ఎస్.పేట గ్రామము లోని బస్టాండ్ సెంటర్ వద్ద వైఎస్ఆర్ విగ్రహం నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర దివంగత ముఖ్యమంత్రి కీర్తిశేషులు స్వర్గీయ డాక్టర్.వైఎస్.రాజశేఖర్ రెడ్డి 77 జయంతి సందర్భంగా ఆత్మకూరు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు మేకపాటి.విక్రమ్ రెడ్డి ఆదేశములతో ఏ.ఎస్.పేట మండల వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కన్వీనర్ పందిళ్ళపల్లి సుబ్బారెడ్డి ఏ.ఎస్.పేట మండల జడ్పిటీసీ సభ్యురాలు పందిళ్ళపల్లి రాజేశ్వరమ్మల సూచన మేరకు నెల్లూరు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజింగ్ సెక్రటరీ పులిమి వెంకట రమేష్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలను వేసి వైఎస్ఆర్ అమర్ రహే జోహార్ వైఎస్ఆర్ అని నినదించారు. అలాగే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటమునకు పూలమాలవేసి పూలతో మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు ఘన నివాళు లు అర్పించారు. అనంతరం డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా భారీ కేకును కట్ చేసి కేకును మరియు మిఠాయిలను అందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు సయ్యద్ సందని భాష మండలంలోని వైఎస్సార్ సీపీ నాయకులు ఏ.కోటిరెడ్డి అయితా వెంకటేశ్వర్లు సూర శ్రీనివాసులరెడ్డి గూడ భాస్కర్ రెడ్డి మండల మాజీ కోఆర్డినేటర్ సభ్యులు షేక్ రియాజ్ అహ్మద్ షేక్ రహమతుల్లా గోసల శ్రీనివాసుల రెడ్డి నీలం వీరయ్య సిరిగిరి వెంకటేశ్వర్లు పి ఖాదర్ ఖాదర్ బాషా ముజీర్ జకీర్ కరిముల్లా సాబ్ జాన్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## కమాన్ కామ్రేడ్... కొత్త జట్టు కట్టే వైసీపీ వ్యూహం ?

ఒకటి ఒంటరి అంకె మాదిరిగా వైసీపీ ఏపీ రాజకీయాల్లో సోలో ఫైట్ ఇస్తూ వస్తోంది. విపక్షంలో ఉన్న వైసీపీ ఇతర ప్రతిపక్షాలతో కలసి కూటమిని కట్టే ప్రయత్నం చేయడం లేదు. దానికి కారణం కాంగ్రెస్ అంటే మొదటి నుంచి పొడ గిట్టని వ్యవహారంగా వైసీపీకి ఉంది. ఇక వామపక్షాల విషయంలో వైసీపీ వైఖరి కూడా అలాగే ఉంది అని అంటున్నారు. నిజానికి ప్రజా సమస్యల విషయంలో వామపక్షాలు దూకుడుగానే ఉంటాయి. వారి అజెండా జెండా అన్నీ జనం కోసమే అంటూ సాగుతాయి. అధికారంలో ఎవరు ఉన్నా కానీ వారి పోరాటం ఆగదు, ఇక అధికారంలో ఉన్నప్పుడు సంగతేమో కానీ ప్రతిపక్షంలో ఉన్న పార్టీలు మాత్రం వామపక్షాలతో చేతులు కలిపి ముందుకు సాగుతాయి. తమ ఉద్యమాలను మరింతగా గట్టిగా చేసేందుకు ఎర్రన్నల బలాన్ని కూడా వాడుకుంటాయి. అయితే వైసీపీ మాత్రం ఈ విషయంలో భిన్న వైఖరితోనే ముందుకు సాగుతూ వస్తోంది. ఇక వైసీపీ ఇన్నాళ్ళూ ఒంటరి పోరాటం చేసింది. కానీ మూడు పార్టీలతో బలంగా ఉన్న టీడీపీ కూటమిని ఇరకాటంలో పెట్టాలన్నా తమ ఉద్యమ వేడి జనాలకు మరింత బలంగా తాకాలన్నా అందుబాటులో ఉన్న శక్తులను కలుపుకుని పోవడం మేలైన రాజకీయ వ్యూహం అని వైసీపీ ఇన్నాళ్ళకు భావిస్తోంది. నియోజకవర్గం స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకూ ఇదే వ్యూహాన్ని అనుసరించాలని ఆ పార్టీ అనుకుంటోంది. ఈ మేరకు వైసీపీ సరికొత్త వ్యూహంతో ముందుకు రాబోతోంది అని అంటున్నారు. ఏపీలో వైసీపీ పెద్ద పార్టీ. విపక్షంలో కూడా నలభై శాతం ఓటు షేర్ ఉన్న పార్టీ. అయితే వైసీపీ ఒంటరిగా ఉద్యమాలు చేసి సక్సెస్ కావచ్చేమో కానీ జనంలో ఆ ఇంపాక్ట్ చూస్తే ఒంటరి అన్నది ఎక్కువగా వినిపించే మాట. ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని ఒంటరిగా వైసీపీ ఎదుర్కోగలదు అన్నది పార్టీకి విశ్వాసం ఉన్నా జనంలో ఆ ధీమా రావాలీ అంటే అందరినీ కలుపుకుని పోవాలని వైసీపీ కొత్త ఆలోచనలు చేస్తోంది అని అంటున్నారు. అందుకే వామపక్షాల వైపు వైసీపీ చూపు పడింది అని అంటున్నారు. ఏపీలో ప్రభుత్వం మీద చేస్తున్న ఉద్యమాలు అన్నీ వైసీపీ ఒంటరిగా చేస్తోంది, వామపక్షాలు విడిగా చేస్తున్నాయి. ఇష్యూ ఒకటే అయినా విడిగా చేయడం వల్ల ఇంపాక్ట్ అనుకున్న స్థాయిలో రావడం లేదని వైసీపీ గ్రహించింది అని అంటున్నారు. అంతే కాదు కూటమి ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టాలన్న వైసీపీ లక్ష్యం కూడా పూర్తి స్థాయిలో నెరవేరడం లేదని అంటున్నారు. అందుకే వైసీపీ ఇపుడు కామ్రేడ్స్ వైపు చూస్తోంది అని అంటున్నారు. కలసి ఉద్యమాలు చేస్తే కలసి వేదికలు పంచుకుంటే ఆ ఇంపాక్ట్ వేరే లెవెల్ లో ఉంటుందని వైసీపీ లెక్క కడుతోంది అని అంటున్నారు. ఏపీలో సర్ ప్రక్రియ మీద వైసీపీది ఒంటరి పోరు అవుతోంది. తమ సానుభూతిపరుల ఓట్లు తీసేయించేస్తున్నారు అని విమర్శలు చేస్తోంది కానీ గట్టిగా దాని మీద పోరాటాలు లేవు, వామపక్షాలు సైతం సర్ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. దాంతో ఈ అజెండాతో వారిని కూడా పక్కన పెట్టుకుని ఉద్యమించాలని వైసీపీ చూస్తోంది అని అంటున్నారు. అలాగే రైతులు ఎదుర్కొంటున్న సమస్యల మీద అలాగే విద్యుత్ చార్జీల మీద నిరుద్యోగం మీద సంక్షేమ పథకాల అమలు తీరు మీద ప్రభుత్వం మీద ఒత్తిడి పెంచాలి అంటే కచ్చితంగా కామ్రేడ్స్ తో కలసి అడుగులు వేయడం మేలు అన్నదే వైసీపీ సరికొత్త వ్యూహం అని అంటున్నారు. దాంతో మెల్లగా ప్రజా పోరాటాల ద్వారా వామపక్షాలతో చేతులు కలిపితే అది ఎన్నికల నాటికి ఏ రూపం దాలుస్తుంది అన్నది చూడాల్సి ఉంది. పొత్తుల దాకా ఈ స్నేహాలు వెళ్తే ఏపీలో కూటముల మధ్య పోరుని 2029 లో అంతా చూడొచ్చు అని అంటున్నారు.

## నగరంలోని వాయు కాలుష్యాన్ని తగ్గించే దిశగా సమగ్ర చర్యలు చేపడుతున్నాం

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**విజయవాడ నగరంలోని వాయు కాలుష్యాన్ని తగ్గించి ప్రజలకు పరిశుభ్రమైన వాతావరణాన్ని అందించేందుకు విజయవాడ నగరపాలక సంస్థ పలు చర్యలను సమర్థవంతంగా అమలు చేస్తోందని కమిషనర్ ధ్యానచంద్ర తెలిపారు. బుధవారం సాయంత్రం విజయవాడ నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో జాతీయ స్వచ్ఛ వాయు కార్యక్రమం అమలుపై కేంద్ర ప్రభుత్వం నియమించిన ఆడిట్ సంస్థ సీఎస్ఐఆర్--నీరీ , అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ ధ్యానచంద్ర వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశంలో పాల్గొని నగరంలో ఎన్‌సీఏపీ కింద అమలు చేస్తున్న కార్యక్రమాలు, వాటి పురోగతిని వివరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో వాయు కాలుష్య నియంత్రణకు ఎండ్-టు-ఎండ్ రోడ్ల అభివృద్ధి, వర్టికల్ గార్డెన్ల ఏర్పాటు, ఫౌంటెన్ల నిర్మాణం, అవెన్యూ ప్లాంటేషన్, రోడ్డు డివైడర్లలో పచ్చదనం పెంపు, మిస్ట్ వాహనాల వినియోగం, మెకానికల్ రోడ్ స్వీపింగ్ వాహనాల ద్వారా రోడ్ల శుభ్రత వంటి చర్యలను చేపడుతున్నామని తెలిపారు. అలాగే రోడ్లపై దుమ్ము వ్యాప్తిని తగ్గించడం, నగర హరితావరణాన్ని విస్తరించడం, ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడం వంటి కార్యక్రమాలను నిరంతరం అమలు చేస్తున్నామని చెప్పారు. ఈ సమావేశంలో విజయవాడ నగరపాలక సంస్థ చీఫ్ ఇంజనీర్ పి. సత్యకుమారి, సీఎస్ఐఆర్--నీరీ ప్రతినిధులు, ఏపీ సీపీడీసీఎల్ సూపరింటెండింగ్ ఇంజనీర్ హేమ మాల్య, జిల్లా పౌర సరఫరాల అధికారి వాణి, ఏపీ కాలుష్య నియంత్రణ మండలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శ్రీధర్ రావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## మాతమ్మ ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన



**సంగం జులై 08 (వార్తాప్రభ ప్రతినిధి)** మండలంలోని నిమ్మతోపు సెంటర్ ఎస్సీ కాలనీలో శ్రీ మాతమ్మ ఆలయ నిర్మాణానికి బుధవారం భక్తిశ్రద్ధల మధ్య శంకుస్థాపన నిర్వహించారు. వేద మంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించి ఆలయ నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టారు. ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

# పశ్చిమలో ఘనంగా డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు

**సంక్షేమానికి ఆద్యుడు వైఎస్సార్.. దాన్ని ముందుకు నడిపింది జగన్!**
**కూటమికి బుద్ధి చెప్పేందుకు.. జగనన్న కోసం ప్రజలు వెయిటింగ్**
**మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు**





**విజయవాడ పశ్చిమ జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో అత్యంత ఘనంగా జరిగాయి. ఈ అన్ని కార్యక్రమాలలో మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన వైఎస్ రాజశేఖర రెడ్డి విగ్రహాలకు, చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం పలుచోట్ల కేక్ కట్ చేసి, పేదలకు సంక్షేమ సేవా కార్యక్రమాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ, స్వర్గీయ వైఎస్ రాజశేఖర రెడ్డి ఐదు సంవత్సరాలు మాత్రమే పరిపాలన చేసినప్పటికీ, ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయేలా పాలన సాగించారని కొనియాడారు. "ఒక ముఖ్యమంత్రి ఎలా ఉండాలి, పరిపాలన ఏ విధంగా చేయాలి, సంక్షేమ పథకాలను పేదలకు ఎలా అందించాలి" అనేదానికి వైఎస్సార్ నిదర్శనంగా నిలిచారన్నారు. ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్యం, ఫీజు రీయింబర్స్మెంట్ ద్వారా ఉచిత విద్య, పేదలందరికీ సొంతిళ్లు వంటి విప్లవాత్మక పథకాలకు ఆద్యుడు వైఎస్సార్ అని, ఆయన పాలన సంక్షేమ రంగానికి ఒక సువర్ణ అధ్యాయమని గుర్తుచేశారు. అదేవిధంగా, వైఎస్సార్ ఆశయాలను, ఆయన ప్రవేశపెట్టిన పథకాలను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారు 2019 నుండి 2024 వరకు మరింత సమర్థవంతంగా ముందుకు తీసుకెళ్లారని వెలంపల్లి పేర్కొన్నారు. జగన్ మోహన్ రెడ్డి ఒక అడుగు ముందుకు వేసి అమ్మఒడి, వైఎస్సార్ చేయూత, ఆరోగ్యశ్రీ బలోపేతం వంటి ఎన్నో పథకాలతో పేద ప్రజలకు అండగా నిలిచారని చెప్పారు. మళ్లీ రాష్ట్రంలో అటువంటి సంక్షేమ పాలన రావాలని, జగన్ మోహన్ రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే పేదలకు మేలు జరుగుతుందని ప్రజలందరూ బలంగా విశ్వసిస్తున్నారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వంపై మండిపడుతూ, మోసపూరిత హామీలతో 2024లో అధికారంలోకి వచ్చిన ఈ ప్రభుత్వం, రెండు సంవత్సరాలు కాకముందే ప్రజలను నట్టేట ముంచిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఏ ఒక్క పథకాన్ని సక్రమంగా అమలు చేయకుండా రాష్ట్ర ప్రజలను వెన్నుపోటు పొడిచిందని విమర్శించారు. రానున్న రోజుల్లో ఎప్పుడు ఎన్నికలు వచ్చినా, కూటమి ప్రభుత్వానికి బుద్ధి చెప్పి, జగన్ మోహన్ రెడ్డి ని మళ్లీ ముఖ్యమంత్రి చేయడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఈ నాటి ప్రజాభిప్రాయం స్పష్టం చేస్తోందన్నారు. వివిధ డివిజన్లలో జరిగిన కార్యక్రమాల వివరాలు:మాజీ కార్పొరేటర్ షేక్ రెహమాతున్నీసా, హయత్ ల ఆధ్వర్యంలో 38వ డివిజన్ కుమ్మరిపాలెం సెంటర్ వద్ద జరిగిన కార్యక్రమంలో వెలంపల్లి వైయస్ ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థులకు పెన్నులు, పుస్తకాలను పంపిణీ చేశారు. 40వ డివిజన్ బ్యాంక్ సెంటర్ వద్ద మాజీ కార్పొరేటర్ యరడ్ల ఆంజనేయరెడ్డి, డివిజన్ అధ్యక్షులు రేగులగుంట రమణయ్య ఆధ్వర్యంలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మిఠాయిలు పంచారు. అలాగే నాగయ్య హోటల్ సెంటర్ వద్ద వైసిపి నాయకులు వణుకూరి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. మాజీ కార్పొరేటర్ పడిగపాటి చైతన్య రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పువ్వాడ వెంకటేశ్వరరావు ల ఆధ్వర్యంలో 42వ డివిజన్ శివాలయం సెంటర్ లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, కేక్ కట్ చేసి పేదలకు పండ్లు, మిఠాయిలు పంపిణీ చేశారు అనంతరం కుండల బజార్ వద్ద గల పార్క్ లోని వైయస్ ఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.. 43వ డివిజన్, బెవర నాగేశ్వరరావు వీధిలో వైసిపి నాయకులు బెవర నాగేశ్వరరావు ఆధ్వర్యంలో వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఊర్మిళ నగర్‌లో మాజీ కార్పొరేటర్ బాపతి కోటిరెడ్డి, డివిజన్ అధ్యక్షులు కంది శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో వైయస్ ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, పేదలకు పండ్లు, మిఠాయిలు అందజేశారు. వైసిపి నాయకులు చేపూరి శ్రీను ఆధ్వర్యంలో 49వ డివిజన్ ఫ్రైజర్ పేట లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పేదలకు పండ్లను పంపిణీ చేశారు. మాజీ కార్పొరేటర్, మాజీ చైర్మన్ బండి పుణ్యశీల, డివిజన్ అధ్యక్షులు బండి రాజ్ కుమార్ ల ఆధ్వర్యంలో 34వ డివిజన్ ఎర్ర కట్ట డౌన్, వైఎస్సార్ పార్క్ నందు వై యస్ ఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించి, పేదలకు పండ్లు, అల్పాహారం పంపిణీ చేశారు. మాజీ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, రాయన నరేంద్ర ల ఆధ్వర్యంలో 46వ డివిజన్ లోని మాజీ మేయర్ కార్యాలయం నందు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పేద ప్రజలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.

# షిఫ్ట్ ఓటర్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

**విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర**



**విజయవాడ పశ్చిమ జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**షిఫ్ట్ ఓటర్ల పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని విజయవాడ నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అన్నారు. బుధవారం ఉదయం తన పర్యటనలో భాగంగా తూర్పు నియోజకవర్గంలోని జేడీ నగర్, తోటవారి వీధిలో ఉన్న 59వ సచివాలయాన్ని సందర్శించి స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్)--2026 ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఓటరు జాబితాలో పేర్లు ఉన్నప్పటికీ ప్రస్తుతం ఆయా చిరునామాల్లో నివసించని వారి వివరాలను క్షేత్రస్థాయిలో మరోసారి పూర్తిస్థాయిలో పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. గతంలో తూర్పు నియోజకవర్గ పరిధిలోని లబ్ధిదారులకు జక్కంపూడిలో గృహాలు కేటాయించి అక్కడికి తరలించినట్లయితే, జక్కంపూడిలో ప్రత్యేక శిబిరాలు ఏర్పాటు చేసి అక్కడ నివసిస్తున్న విజయవాడ వాసులందరూ ఎస్ఐఆర్ ప్రక్రియను పూర్తి చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే జక్కంపూడిలో సర్ పై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం 59వ సచివాలయంలో ఎస్ఐఆర్ పురోగతిని సమీక్షించిన కమిషనర్, తక్కువ పురోగతి నమోదు చేసిన బూత్ లెవల్ అధికారులతో (బీఎల్వోలు) నేరుగా మాట్లాడి వారికి ఉన్న సందేహాలను నివృత్తి చేశారు. ప్రక్రియను వేగవంతంగా, నాణ్యతతో పూర్తి చేసే విధంగా అవసరమైన మార్గదర్శకాలు అందించి పురోగతి మెరుగుపర్చాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ ఈఆర్వో వెన్నెల శ్రీను, సూపర్వైజర్లు, బీఎల్వోలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మెరుగైన వైద్యం కోసం రూ 14 లక్షల విలువైన ఎల్ఓసిలు అందజేత ..

**విజయవాడ పశ్చిమ జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**ఎం ఎల్ ఏ సుజన చౌదరి సౌజన్యంతో ముఖ్యమంత్రి సహాయనిది నుండి మంజూరైన ఎల్ ఓ సీ (లెటర్ ఆఫ్ క్రెడిట్) లను ఎం ఎల్ ఏ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ కూటమి నేతలతో కలిసి అందజేశారు ..39 వ డివిజన్, కామకోటి నగర్ కు చెందిన పులిపాటి మోహన్ రావు (62 ) గాల్ స్టోన్ సమస్యతో బాధపడుతూ ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు అతనికి మెరుగైన వైద్యం అందించాలని శస్త్ర చికిత్స చేయాలని వైద్యులు తెలపడంతో ఎన్డీయే కార్యాలయంలో వైద్యం సాయం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 4 లక్షల 42 వేల ఎల్ ఓ సీ ను బాధితుడి కుటుంబ సభ్యులకు అందజేశారు.. 46 వ డివిజన్, చిట్టి నగర్ కు చెందిన లేళ్ల ప్రకాష్ రెడ్డి ( 61) హెర్నియా తో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 3లక్షల 45 వేల ఎల్ ఓ సీ ను అందజేశారు. అదే విధంగా 49 వ డివిజన్, ఫ్రైజర్ పేట కు చెందిన వగ్రి సూర్య కుమారి హృద్రోగం తో బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం దరఖాస్తు చేసుకోగా మంజూరైన రూ 6 లక్షల 50 వేల విలువైన ఎల్ ఓ సీ ను అందజేశారు..త్వరితగతిన స్పందించి ఎల్ ఓ సీ లను అందజేయడంతో బాధిత కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే సుజనా కు కృతజ్ఞతలు తెలిపారు. టీడీపీ రాష్ట్ర నాయకులు గుర్రంకొండ, ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ నున్న కృష్ణ, దుర్గమ్మ గుడి ట్రస్ట్ బోర్డు మెంబర్ అవ్వారు శ్రీనివాసరావు, ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం కన్వీనర్ పచ్చిపులుసు వెంకట శివప్రసాద్, కూటమి నేతలు ఏలూరి సాయి శరత్, షేక్ కరిముల్లా, దనాల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# ఎన్డీయే కార్యాలయంలో ప్రజా దర్బార్ కు విశేష స్పందన

**విజయవాడ పశ్చిమ జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమ నియోజకవర్గంలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని, వాటి పరిష్కారం దిశగా చర్యలు చేపట్టేందుకు ఎమ్మెల్యే సుజనా చౌదరి నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ లకు ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తుంది.. ఎమ్మెల్యే సుజన చౌదరి ఆదేశాలతో కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్ ,టీడీపీ రాష్ట్ర నాయకులు గుర్రంకొండ, టీడీపీ క్లస్టర్ ఇన్చార్జ్ ధనేకుల వెంకట సుబ్బారావు,ఎన్టీఆర్ జిల్లా బీజేపీ వైస్ ప్రెసిడెంట్ నున్న కృష్ణ, మాజీ కార్పొరేటర్ మహాదేవు అప్పాజీరావు తో కలిసి వినతులు స్వీకరించారు..భవానిపురం, ఎన్డీయే కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రజలు వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు..46 వ డివిజన్, లంబాడి పేట కొండ ప్రాంతంలో నివసిస్తున్న సుమారు 32 కుటుంబాల ప్రజలు తమకు ఇళ్లను మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు..భారీ వర్షాల సమయంలో కొండ చరియలు విరిగిపడటం, పిచ్చింగ్ లు కూలి నివాస సముదాయాలు దెబ్బతింటున్నాయన్నారు.. తమకు కూటమి ప్రభుత్వం ఇళ్లను కేటాయించాలన్నారు..ఈ విషయాన్ని ఎమ్మెల్యే సుజనా చౌదరి దృష్టికి తీసుకెళ్తామని కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గుర్రం కొండ తెలిపారు.




**వీఆర్వో తో మాట్లాడి పారి వివరాలను నమోదు చేశారు...**ప్రజలు తమ వినతులను రేషన్ కార్డులు పింఛన్లు, తాగునీరు, ఇళ్లస్థలాలు, వైద్య సహాయం వంటి తదితర సమస్యలపై దరఖాస్తు రూపంలో అందజేశారు.... ఈ కార్యక్రమంలో కూటమి నేతలు ధనాల శ్రీనివాసరావు, షేక్ కరిముల్లా, దాసరి బుజ్జి తదితరులు పాల్గొన్నారు..

# " బ్రాడీపేట, వైద్య కళాశాల మధ్య రైల్వే ఫుట్ పాత్ బ్రిడ్జి నిర్మించాలి "

**ఆమ్ ఆద్మీ పార్టీ, రాష్ట్ర ఉపాధ్యక్షులు, డాక్టర్ టి. సేవ కుమార్ విజ్ఞప్తి**



**గుంటూరు టౌన్ జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గుంటూరు నగర పాద చారు ల ప్రయోజనార్థం బ్రాడీపేట ఒకటవ లైన్, రెండు లేదా మూడో అడ్డ రోడ్డు నుండి గుంటూరు వైద్య కళాశాల వరకు రైల్వే ఫుట్ పాత్ బ్రిడ్జి నిర్మించాలని ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ టి. సేవకుమార్ బుధవారం ఒక ప్రకటనలో రైల్వే శాఖను కోరారు. శంకర విలాస్ రైల్వే ఓవర్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతున్నప్పుడే కాక పూర్తయిన తర్వాత కూడా రైల్వే అండర్ బ్రిడ్జి లేనందున పాద చారులు అటు ఇటు రాకపోకలు చాలా ఇబ్బంది కలుగుతాయని, ఆ ఇబ్బందిని తొలగించేందుకు ఫుట్ పాత్ బ్రిడ్జి ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇది ఎంతో ఖర్చుతో కూడుకున్నది కాదని స్థానిక ప్రజా ప్రతినిధులైన గుంటూరు లోక్ సభ సభ్యులు కేంద్రమంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ ,ఎమ్మెల్యేలు గళ్ళ మాధవి ,నసీర్ అహ్మద్ లు చొరవ తీసుకొని బ్రిడ్జి ప్రాధాన్యతను రైల్వే శాఖకు వివరించి రైల్వే ఫుట్ పాత్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలా చూడాలని డాక్టర్ టి. సేవ కుమార్ ఆ ప్రకటనలో కోరారు

# బోధనలో సాంకేతిక వినియోగం కీలకం




**విజయవాడ పశ్చిమ జులై 8:(వార్తా ప్రభ ప్రతినిధి)**సాధారణ బోధనలో సాంకేతిక వినియోగాన్ని మేళవించి, అధునాతన విధానాల ద్వారా విద్యార్థులకు బోధించడం ద్వారా బోధన ఆసక్తికంగా మారుతుందని, ఫలితంగా విద్యార్థుల్లో చదవాలనే ఉత్సాహం పెరుగుతుందని ఆంగ్ల భాష బోధనా నిపుణుడు, సిద్ధార్థ డీమ్డ్ యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ హెచ్.నరేంద్ర కుమార్ అన్నారు. వర్జీనియా వుడ్స్ రూపొందిన 'ఇష్యూస్ ఇన్ ఇంగ్లిష్' సాఫ్ట్వేర్ పై అధ్యాపకుల నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం కెబిఎన్ కళాశాల ఆంగ్ల శాఖ ఆధ్వర్యంలో బుధవారం జరిగింది. రిసోర్స్ పర్సన్ గా పాల్గొన్న నరేంద్రకుమార్ మాట్లాడుతూ సాంకేతిక ఆధారిత భాషా బోధన ద్వారా అధ్యాపకులు తప్పనిసరిగా డిజిటల్ బోధనా నైపుణ్యాలను మెరుగుపరుచుకోవాలన్నారు. సాఫ్ట్‌వేర్‌కు సంబంధించిన వివిధ అంశాలను సమగ్రంగా ప్రదర్శించి, అందులోని ముఖ్యమైన సౌకర్యాలను వివరించారు. వ్యాకరణం, పదసంపద, ఉచ్చారణ, శ్రవణం, పఠనం, రచన, సంభాషణా నైపుణ్యాలకు సంబంధించిన ఇంటరాక్టివ్ మాడ్యూళ్లను పరిచయం చేశారు. అధ్యాపకులు స్వయంగా సాఫ్ట్‌వేర్‌ను ఉపయోగించి అభ్యాస వనరులను పొందడం, విద్యార్థులకు వ్యాయామాలను కేటాయించడం, వారి అభ్యాస పురోగతిని సమర్థవంతంగా పర్యవేక్షించడం వంటి అంశాలపై ప్రాయోగిక శిక్షణను అందించారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మాట్లాడుతూ అధ్యాపకులు నిరంతరం తమ నైపుణ్యాలను పెంచుకోవాలని, అప్పుడే విద్యార్థులకు సమకాలీన అంశాల్లో శిక్షణ ఇవ్వటం సాధ్యమవుతుందన్నారు. అధ్యాపకులు శాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్‌టీఆర్ జిల్లా డీపీఆర్వోగా తలుపుల నాగేశ్వరరావు



**విజయవాడ పశ్చిమ జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**పశ్చిమగోదావరి జిల్లాలో సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించి, పదోన్నతిపై ఎన్టీఆర్ జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డీపీఆర్వో)గా బాధ్యతలు స్వీకరించిన తలుపుల నాగేశ్వరరావు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నూతన డీపీఆర్వోకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రభుత్వం--ప్రజల మధ్య సమర్థవంతమైన వారధిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ విధానాలను వేగవంతంగా, కచ్చితంగా, విస్తృతంగా ప్రజలకు చేరవేసేలా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి లబ్ధిదారునికీ పూర్తిస్థాయిలో చేరేలా సమర్థవంతమైన సమాచార ప్రసారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ఆధునిక సాంకేతిక ప్రపంచంలో సమాచార ప్రసారంలో విశ్వసనీయత, పారదర్శకత, సమయపాలనకు ప్రాధాన్యమిస్తూ, జిల్లా సమగ్రాభివృద్ధిలో సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక గుర్తింపు పొందేలా పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఐపీఆర్వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్వో కె.రవి, వీవీ ప్రసాద్ పాల్గొన్నారు.



# అమ్మ చెప్పిన సూచనలు

ఏకాగ్రత ఉంటేనే
లక్ష్యాన్ని చేరగలము
శ్రమైక్య జీవనమే
ఉన్నతికి సోపానము
మనిషికి ఏకాంతము
ఎంతైనా అవసరము
గొప్ప పనుల సాధనకు
అవుతుంది ఘన ఆయుధము
పెద్దదైతే ఆశయము
ఎక్కువగును పోరాటము
చేయాలి నిరంతరము
ఎడతెగని అభ్యాసము
శ్రమిస్తేనే విజయము
అక్షరాలది సత్యము
యోచిస్తేనే గొప్పగా
దొరుకుతుంది పరిస్కారము



**-గద్వాల సోమన్న**
ఎమ్మిగనూరు,
సెల్ :9966414580

# ప్రతి ఒక్కరి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్సార్

## ఘనంగా వైఎస్సార్ 77 వ జయంతి వేడుకలు

**ఆత్మకూరు జులై 8 (వార్తాప్రభ)** ఆత్మకూరు నియోజకవర్గం మర్రిపాడులోని వైస్సార్సీపీ కార్యాలయం మోహన్ రెడ్డి ఆఫీస్ యందు ఆత్మకూరు మాజీ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్ రెడ్డి ఆదేశాలతో దివంగత మహానేత,మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు.మొదట వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు.అనంతరం మండల నాయకులతో కలిసి కేక్ కట్ చేసి 77 వ జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కన్వీనర్ చెన్ను వెంకటేశ్వర్ రెడ్డి మాజీ కన్వీనర్ బొర్రా సుబ్బారెడ్డి యువత మండల అధ్యక్షులు చంద్ర నారాయణ స్వామి ఎంపీటీసీ హజరత్ రెడ్డి తదితరులు మాట్లాడారు. నాటి బాబు పాలనలో రైతులు వరసగా ఆత్మహత్యలు చేసుకుంటున్న క్రమంలో విద్యుత్ సరఫరా లేక పంటలు ఎండిపోతున్న తరుణంలో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేవెళ్ల నుంచి ఇచ్ఛాపురం వరకు 1450కిపైగా కిలోమీటర్లు పాదయాత్ర చేసి రైతుల కష్టాలను చూసి వారిని ఓదార్చారని అధికారంలోకి రాగానే రైతులకు ఉచిత కరెంటు ఇస్తానని ఇచ్చిన హామీ మేరకు ముఖ్యమంత్రిగా తొలి సంతకం దానిపైనే చేశారని గుర్తు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఫీజు రీయింబర్స్మెంట్ మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు ప్రాణాపాయ పరిస్థితుల్లో 108, 104 వాహనాల ఏర్పాటు అమలుతో దేశానికే ఆదర్శప్రాయంగా రాజశేఖర్ రెడ్డి నిలిచారన్నారు.సమగ్ర సోమశిల సాధించేందుకు పోతిరెడ్డిపాడు హెడ్ రెగ్యులేటర్ వద్ద నీటి సరఫరా స్థాయిని పెంచి సోమశిల జలాశయంలో తొలిసారి 78 టీఎంసీల నీటి నిలిపిన ఘనత ఆయనకే



దక్కుతుందన్నారు. ఆత్మకూరు ఉదయగిరి నియోజకవర్గాలతో పాటు ప్రకాశం జిల్లాలోని పలు ప్రాంతాలకు తాగు సాగునీటి సరఫరా కోసం ఉద్దేశించిన హైలెవల్ కెనాల్ రూపకర్తగా ఆయన నిలిచారన్నారు.ఆయన ఆశయాల సాధన కోసం కుమారుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డి మరో అడుగు ముందుకేసి ఎన్నో సంక్షేమ పథకాలు మహిళలకు ఆర్థిక స్వావలంబన అందించిన ఘనత సాధించారన్నారు. పేదల పెన్నిధిగా పారిశ్రామికవర్గాలకు చేయూతనిస్తూ అండగా నిలిచిన రాజశేఖర్ రెడ్డి కృషితో జిల్లాలో కృష్ణపట్నం పోర్టు పవర్ ప్రాజెక్టులు పరిశ్రమల కోసం శ్రీసిటి మేనకూరు సెజ్ తదితరాలు ఏర్పాటు చేశారన్నారు.ఆయన పాలన ప్రజలకు పండుగలా ఉండేదని కొనియాడారు.డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ప్రజానాయకుడని కొనియాడారు. ప్రజల కష్టాలను ప్రత్యక్షంగా తెలుసుకోవడానికి వేల కిలోమీటర్లు పాదయాత్ర చేసి అధికారంలోకి వచ్చిన అనంతరం రైతులు విద్యార్థులు మహిళలు వృద్ధులు నిరుపేదల సంక్షేమాన్ని లక్ష్యంగా చేసుకుని ఎన్నో చారిత్రాత్మక సంక్షేమ పథకాలను అమలు చేశారని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ ఆరోగ్యశ్రీ 108 అంబులెన్స్ 104 వైద్య సేవలు ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇందిరమ్మ ఇళ్లు జలయజ్ఞం వంటి పథకాలతో కోట్లాది మంది జీవితాల్లో వెలుగులు నింపిన మహానేత వైఎస్సార్ అని పేర్కొన్నారు.సాగునీటి రంగానికి అత్యంత ప్రాధాన్యత ఇచ్చిన వైఎస్సార్ రాష్ట్ర అభివృద్ధికి బలమైన పునాదులు వేశారని తెలిపారు.సంగం నెల్లూరు బ్యారేజీల నిర్మాణానికి ఆయన శ్రీకారం చుట్టగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వాటిని పూర్తి చేశారని చెప్పారు.దివంగత మంత్రి మేకపాటి గౌతమ్ రెడ్డి సేవలను గుర్తించి సంగం బ్యారేజీకి ఆయన పేరు పెట్టగా ప్రస్తుతం అధికారంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఆ పేరును తొలగించడం దురదృష్టకరమని విమర్శించారు.వైఎస్సార్ ఆశయాలను వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ముందుకు తీసుకెళ్తున్నారని ప్రజల సంక్షేమమే వైఎస్సార్ కుటుంబానికి ప్రధాన లక్ష్యమని అన్నారు.రానున్న రోజుల్లో ప్రతి కార్యకర్త గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి మళ్లీ వైఎస్సార్సీపీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకురావడానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు మాగంటి శ్రీనువాసులు రెడ్డి ఎంపీటీసీ కొండారెడ్డి విద్యార్థి సంఘం నియోజకవర్గ మండల అధ్యక్షులు బొర్రా విష్ణువర్ధన్ రెడ్డి వెంకటేశ్వర్లు రెడ్డి గంగినేని.విజయ్ కుమార్ సోషల్ మీడియా కన్వీనర్ పొంగూరు.సుధాకర్ ఓబుల్ రెడ్డి చిన్నారెడ్డి కొండారెడ్డి రామకృష్ణ రెడ్డి ఖాదర్ భాషా బీసీ సెల్ మండల అధ్యక్షులు నాగరాజు వెంకటేశ్వర్లు కత్తి పద్మారావు రమణారెడ్డి శ్రీనివాసులు రెడ్డి కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి,వెంగయ్య రోశయ్య వెంకటేశ్వర్లు రెడ్డి మాజీ సర్పంచులు ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మచిలీపట్నంలో ఘనంగా వైఎస్సార్ 77వ జయంతి వేడుకలు.



**మచిలీపట్నం జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వై.ఎస్. రాజశేఖర రెడ్డి 77వ జయంతి వేడుకలను వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మచిలీపట్నంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కోర్టు సెంటర్‌లో ఉన్న డాక్టర్ వైఎస్సార్ విగ్రహానికి మచిలీపట్నం వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జి పేర్ని కిట్టు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో కేక్ కట్ చేసి జయంతి వేడుకలను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని డాక్టర్ వైఎస్సార్ ప్రజాసేవను స్మరించుకున్నారు. ఆయన రాష్ట్ర ప్రజలకు అందించిన సంక్షేమ పాలనను గుర్తుచేసుకుంటూ నివాళులు అర్పించారు.

# ప్రహరీ గోడ కూలి మహిళ మృతి..

## నిర్వాహకుల నిర్లక్ష్యంపై భర్త తీవ్ర ఆవేదన



**గన్నవరం, జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**గన్నవరం పట్టణంలోని దావాజీగూడెంలో బుధవారం విషాద ఘటన చోటుచేసుకుంది. సర్వీస్ సెంటర్ తొలగింపు పనుల చేపట్టిన సమయంలో ప్రహరీ గోడ అనుకోని ఉన్న మిలటరీ హోటల్, జనతా టిఫిన్ సెంటర్ నిర్వహిస్తున్న వెంకటనరసమ్మ(27) పైన ప్రహరీ గోడ ఒక్కసారి గా కుప్పకూలింది.హుటాహుటానా హాస్పిటల్ కి తరలించినప్పటికి ఆమె అప్పటికే వైద్యులు మరణించినట్లు నిర్ధారించారు.ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన ఆమె అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు.మృతురాలికి ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు.మృతురాలి భర్త కంబాల చంద్రశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం హోటల్ పక్కనే ఉన్న సర్వీస్ సెంటర్ తొలగింపు పనులను ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండా ప్రారంభించారన్నారు.తమ టిఫిన్ హోటల్ ఉదయం 11 గంటల వరకు నడుస్తుందని, ఆ తర్వాత పనులు చేపట్టాలని తాను కోరినా సంబంధిత వారు పట్టించుకోలేదన్నారు.పనులు జరుగుతున్న సమయంలో జేసీబీ ప్రహరీ గోడను తాకడంతో ఒక్కసారిగా గోడ కూలి తన భార్యపై పడిందని తెలిపారు.ఇప్పటికే రెండు రోజుల క్రితం పనులు చేపడతామని చెప్పడంతో మా హోటల్‌ను మూసివేశామన్నారు.ముందస్తు సమాచారం లేకుండా భద్రతా చర్యలు తీసుకోకుండా పనులు నిర్వహించడంతో ఈ ప్రమాదం జరిగిందని చంద్రశేఖర్ ఆవేదన వ్యక్తం చేశారు.

# సర్' పేరుతో సైడ్ గేమ్..!

- మై టీడీపీ యాప్‌కు అధికారులే వంతపాడారా?
- ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో సర్ దరఖాస్తులు
- స్కానింగ్ కు ఇచ్చామంటూ అధికారుల షాకింగ్ సమాధానం

**ఆత్మకూరు జూలై 08 (వార్తాప్రభ)** కేంద్ర ఎన్నికల సంఘం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ ప్రక్రియను అధికార కూటమి పార్టీ అవసరాలకు వాడుకుంటున్నారనే ఆరోపణలకు సంగం మండలం వేదికగా మారింది.మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలోని కోరిమెర్ల సచివాలయంలో బుధవారం వెలుగులోకి వచ్చిన ఘటన అధికార యంత్రాంగం తీరుపై తీవ్ర అనుమానాలకు తావిచ్చింది.ఓటర్ల నుంచి సేకరించిన సర్ దరఖాస్తులు ప్రైవేట్ వ్యక్తుల చేతుల్లో ఉండగా, వారు 'మై టీడీపీ' యాప్‌లో వివరాలు నమోదు చేస్తున్నట్లు స్థానికులు గుర్తించారు.ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన గోప్యమైన పత్రాలు ప్రైవేట్ వ్యక్తుల వద్దకు ఎలా చేరాయన్న ప్రశ్నలకు అధికారుల నుంచి ఆశ్చర్యకరమైన సమాధానం వచ్చింది.స్కానింగ్ చేసుకుని తిరిగి ఇస్తామని చెప్పడంతో ఇచ్చాం" అంటూ అధికారులు చెప్పినట్లు సమాచారం.ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన పత్రాలను ఎలాంటి అధికారిక అనుమతి లేకుండా ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించడం తీవ్ర విమర్శలకు దారితీస్తోంది.విచిత్రమేమిటంటే ఈ మొత్తం ప్రక్రియ అంతా కోరిమెర్ల సచివాలయంలోనే బహిరంగంగా సాగడం.ఓటర్ల నుంచి సేకరించిన సర్' దరఖాస్తులను ప్రైవేట్ వ్యక్తులు పరిశీలిస్తూ 'మై టీడీపీ' యాప్‌లో నమోదు చేస్తున్నా అధికారులు చూస్తూ ఉండిపోయారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.ఇదంతా అధికారుల సమక్షంలోనే జరగడం ఎన్నికల ప్రక్రియ నిష్పాక్షికతపై మరిన్ని





అనుమానాలకు తావిస్తోంది.కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా నిర్వహించాల్సిన సర్' ప్రక్రియను రాష్ట్రంలో అధికార పార్టీ డేటా సేకరణ కార్యక్రమంగా మార్చేశారా? అనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అధికార యంత్రాంగమే అధికార పార్టీకి కొమ్ముకాస్తూ ఎన్నికల వ్యవస్థ విశ్వసనీయతను దెబ్బతీస్తోందని ప్రతిపక్షాలు మండిపడుతు న్నాయి.సాక్షాత్తు రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి సొంత నియోజకవర్గంలోనే ఇలాంటి ఘటన వెలుగులోకి రావడం మరింత సంచలనంగా మారింది.ఈ వ్యవహారంపై జిల్లా ఎన్నికల అధికారులు ఉన్నతాధికారులు తక్షణమే విచారణ చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్లు వెల్లువెత్తుతున్నాయి.

# వక్ఫ్ అక్రమాల పై అధికారులకు వక్ఫ్ బోర్డు నోటీసులు

## కొండపల్లి మున్సిపల్ కమిషనర్, రెవెన్యూ శాఖ కు వక్ఫ్ బోర్డ్ నోటీసులు




**ఇబ్రహీంపట్నం, జులై 08(వార్తా ప్రభ ప్రతినిధి):**కొండపల్లి పట్నంలోని వక్ఫ్ బోర్డు స్థలాలు, ఆక్రమణలు సంబంధిత అంశాలపై వివరణ కోరుతూ కొండపల్లి మున్సిపల్ కమిషనర్, ఇబ్రహీంపట్నం తాసిల్దార్, రెవిన్యూ శాఖకు ఎన్టీఆర్ జిల్లా వక్ఫ్ బోర్డు నోటీసులు జారీ చేసింది. ఇందులో ముఖ్యంగా వక్ఫ్ ఆస్తులకు ఎన్ఓసీలు, నిర్మాణాలకు టౌన్ ప్లానింగ్, అక్రమంగా ఇంటి పన్నులు, వక్ఫ్ బోర్డు ఆస్తులలో వక్ఫ్ బోర్డు అనుమతి లేకుండా రోడ్లు, డ్రైనేజీల నిర్మాణం, విద్యుత్, మంచినీటి సరఫరా వంటి చేయడంపై ఆక్షేపణ తెలిపారు.హజ్రత్ ముర్తజా అలీ పంజా, సర్వే నం. 212/ఏలో 13.75 ఎకరాలు,సర్వే నం. 212/బిలో 4.55 ఎకరాలు (మొత్తం 18.30 ఎకరాలు) కలిగిన భూములు వక్ఫ్ ఆస్తులుగా గుర్తించబడి, 28.06.1962 నాటి ఆంధ్రప్రదేశ్ గెజిట్ నం. 26, పార్ట్-××లో వక్ఫ్ భూములుగా ప్రచురించబడ్డాయి. సర్వే నం. 289/3లో 3.75 ఎకరాల విస్తీర్ణం కలిగిన భూమి కూడా వక్ఫ్ ఆస్తిగా గుర్తించబడింది. అదేవిధంగా ఇబ్రహీంపట్నం లో ఖాజీ మాన్యం 'ఖాజీ సర్వీస్ ఇనామ్ భూమి' కూడా వక్ఫ్ ఆస్తిగా గుర్తించబడింది. అక్కడ కూడా మున్సిపల్ నిధులతో అభివృద్ధి చేయడంపై ఆక్షేపణ వ్యక్తం చేశారు.సర్వేనెంబర్ 293 /1 సర్వేనెంబర్ 401. సర్వే నంబర్ 438/1 భాష అలం పంజా వక్ఫ్ భూములుగా ఉన్నవి ఆయా అంశాలకు సంబంధించి వివరణ ఇవ్వాలని, లేనిచో వక్ఫ్ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటామని నోటీస్ లో తెలిపారు.

# తెల్లదేవరపల్లిలో జననేత జయంతి కార్యక్రమాలు



**విస్సన్నపేట జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** స్థానిక మండలంలోని తెల్లదేవరపల్లి గ్రామంలో జననేత వైయస్ రాజశేఖర రెడ్డి 77వ జయంతి ఉత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నాగచారి ధారావత్ శ్రీను వైసీపీ అభిమానులు కార్యకర్తలు సానుభూతి పరులు తదితరులు పాల్గొన్నారు. జననేతకు పూల దండలు వేసి నివాళులర్పించి అనంతరం కేకు కటింగ్ కార్యక్రమం నిర్వహించారు.

# పీసీపీఎన్‌డీటీ చట్ట అమలుపై జిల్లా స్థాయి కమిటీ సమావేశం.




**మచిలీపట్నం జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** జిల్లా కలెక్టర్ డి.కే. బాలాజీ అధ్యక్షతన బుధవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఛాంబర్‌లో జిల్లా స్థాయి మల్టీ మెంబర్ అప్రోప్రియేట్ అథారిటీ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొత్తగా నమోదు కోసం దరఖాస్తు చేసుకున్న ఆద్య ఫీటల్ కేర్ ఆసుపత్రి (మచిలీపట్నం), ఎం.జె. హాస్పిటల్ (కానూరు), సిద్ధి అడ్వాన్స్ ఫీటల్ కేర్ (గుడివాడ) దరఖాస్తులు, తనిఖీ నివేదికలను పరిశీలించి అనుమతులు మంజూరు చేశారు. అదేవిధంగా అనుమతుల పునరుద్ధరణ కోసం దరఖాస్తు చేసుకున్న కీర్తి హాస్పిటల్ (చల్లపల్లి), ఉత్తమ్ స్కాన్ సెంటర్ (మచిలీపట్నం), సుధాకర్ ఇమేజింగ్ అండ్ డయాగ్నస్టిక్స్ సెంటర్ (చల్లపల్లి), లతా హాస్పిటల్ అండ్ విజయ ఇమేజింగ్ సెంటర్ (ఉయ్యూరు)లకు సంబంధించి దరఖాస్తులు, ఇన్‌స్పెక్షన్ నివేదికలను పరిశీలించి అనుమతులు మంజూరు చేశారు. అలాగే అనుమతుల సవరణ (మోడిఫికేషన్) కోసం దరఖాస్తు చేసుకున్న కామినేని హెల్త్ కేర్ (పోరంకి), లైట్ హోమ్ హాస్పిటల్ (పురుషోత్తపట్నం, గన్నవరం), పిన్నమనేని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (గన్నవరం) దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేశారు. ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పి. యుగంధర్, ఇన్‌చార్జి అదనపు జిల్లా జడ్జి జి. వెంకటేశ్వరరావు, అదనపు ఎస్పీ వి.వి. నాయుడు, ఎన్జీవో సభ్యుడు ఎం. ధర్మతేజ తదితరులు పాల్గొన్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర ప్రభుత్వం పీసీపీఎన్‌డీటీ చట్ట ఉల్లంఘనలకు సంబంధించిన ఫిర్యాదుల కోసం ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నంబర్ 1800 233 2447 పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ డి.కే. బాలాజీ ఆవిష్కరించారు. ప్రజలు చట్ట ఉల్లంఘనలకు సంబంధించిన సమాచారం ఉంటే టోల్‌ఫ్రీ నంబర్‌కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు.

# ఫెర్టిలైజర్ దుకాణంలో ఏడీఏ తనిఖీలు



**సంగం జూలై 08 (వార్తాప్రభ ప్రతినిధి)** సంగం మండలం మర్రిపాడులో ఎరువుల దుకాణంలో వ్యవసాయ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ (ఏడీఏ) కే. శివ నాయక్ గురువారం ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఇంటర్నల్ స్క్వాడ్ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.గతేడాదితో పోలిస్తే ఈ ఏడాది యూరియా డీఏపీ అమ్మకాలలో నమోదైన వ్యత్యాసాలపై ఆరా తీశారు. నమోదైన విక్రయాల వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. రైతులకు ఎరువులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటున్నామని ఎరువులను అధిక ధరలకు విక్రయించినా రికార్డుల్లో లోటుపాట్లు గుర్తించినా సంబంధిత డీలర్లపై చట్టపరమైన చర్యలు తప్పవని ఏడీఏ శివ నాయక్ హెచ్చరించారు.

# విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేసిన గోపికృష్ణ



**నందిగామ జూలై 8 (వార్తప్రభ):** పట్టణ శివారు అనాసాగరం ప్రభుత్వ ప్రైమరీ పాఠశాల విద్యార్థుల మధ్య తన పుట్టినరోజు వేడుకలు జరుపుకోవాలని చాలా సంతోషంగా వుంది అని తెలుగుదేశం పార్టీ నాయకులు దుగ్గిదేవి గోపికృష్ణ అన్నారు. బుధవారం దుగ్గిదేవి గోపికృష్ణ,అరుణ జ్యోతి దంపతులు గోపికృష్ణ జన్మదినము సందర్భంగా స్థానిక ప్రభుత్వ ప్రైమరీ పాఠశాలలో 75మంది విద్యార్థులుకు నోట్ పుస్తకాలు పంపిణి చేశారు.విద్యార్థులుకు నోట్ పుస్తకాలు అందించటం ద్వారా విద్యార్థులు కు మేము అండగా ఉన్నామని భరోసా ఇస్తున్నట్లు ఉందని గోపికృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు ఆకుల శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు హనుమాన్ రాజు, కల్పన, పద్మ, చిలకమ్మ, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సూరారం చౌరస్తాలో డివైడర్లు, సిగ్నల్స్ ఓపెన్ చేయించాలని ఎమ్మెల్యేకు వినతి

## వెంటనే స్పందించి ట్రాఫిక్ పోలీసులతో మాట్లాడిన ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో తరలివెళ్లిన కాలనీవాసులు



**సూరారం, జూలై 8, (వార్తాప్రభ)** : సూరారం ప్రధాన చౌరస్తా (ఎక్స్ రోడ్) లో మూసివేసిన డివైడర్లను తొలగించి, సిగ్నల్స్ వెంటనే ఓపెన్ చేయాలని కోరుతూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్‌కు స్థానిక ప్రజలు మొరపెట్టుకున్నారు. పర్యావరణ ప్రేమికుడు, సామాజికవేత్త కోల రవీందర్ ముదిరాజ్ ఆధ్వర్యంలో బుధవారం నాడు కాలనీ అధ్యక్షులు, ప్రతినిధులు ఎమ్మెల్యేను కలిసి ఈ మేరకు రాతపూర్వక వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కోల రవీందర్ ముదిరాజ్ మరియు కాలనీవాసులు ఎమ్మెల్యేకు సమస్యను వివరించారు. సూరారం చౌరస్తాలో భూగర్భ మురుగునీటి కాల్వ (అండర్ గ్రౌండ్ డ్రైనేజీ) పైప్‌లైన్ పనుల నిమిత్తం దాదాపు నెల రోజుల క్రితం ఇక్కడ డివైడర్లను అడ్డం పెట్టి రోడ్డును మూసివేశారని తెలిపారు. ప్రస్తుతం చౌరస్తాలో పనులు పూర్తిగా ముగిసినప్పటికీ, ఆ డివైడర్లను అలాగే వదిలేయడం వల్ల వాహనదారులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. డివైడర్లను తీసేసి, సిగ్నల్స్ ఓపెన్ చేయడం ద్వారా సూరారం విలేజ్ నుండి వచ్చే వాహనాలను ఎడమ వైపునకు తిప్పి, నారాయణ హాస్పిటల్ నుండి యూటర్న్ తీసుకునే విధంగా శాశ్వత ఏర్పాటు చేయించాలని కోరారు. ఈ మూసివేత వల్ల స్థానికంగా ఉండే కార్మికులు, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు రోడ్డు దాటడానికి నిత్యం నరకయాతన అనుభవిస్తున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. కాలనీవాసుల సమస్యపై ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ తక్షణమే సానుకూలంగా స్పందించారు. అక్కడికక్కడే స్థానిక ట్రాఫిక్ పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడారు. పనులు పూర్తయినందున చౌరస్తాలో ఉన్న డివైడర్లను వెంటనే తొలగించి, సిగ్నల్స్ ఓపెన్ చేయడం ద్వారా ప్రజలకు, వాహనదారులకు తగిన సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. ప్రజల ఇబ్బందులను ఆలకించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యేకు కోల రవీందర్ ముదిరాజ్, స్థానికులు హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, కోల శ్రీకాంత్, శ్రీనివాస్ రెడ్డి కె, విక్రం రెడ్డి, కాలనీ అధ్యక్షులు సురేష్, ప్రసాద్, కేశవ్, గోపాల్ రెడ్డి, అనీఫ్ మరియు పలువురు కాలనీ సభ్యులు, బస్తీవాసులు పాల్గొన్నారు.

# సంగం లో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**సంగం జూలై 08 (వార్తాప్రభ ప్రతినిధి)** మండల కేంద్రమైన సంగంలో వైఎస్సార్సీపీ మండల కన్వీనర్ వులగం శంకర్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.అనంతరం భారీ కేక్ ను కట్ చేసి అందరికి వంచిపెట్టారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి షేక్ కరిముల్లా మాజీ జడ్పీటీసీ సభ్యులు దేవనహాయం మాజీ సర్పంచ్ మానికల చందన్ కుమార్ వైఎస్సార్సీపీ నేతలు గుండాల బాలచంద్రారెడ్డి సూరి మదన్మోహన్ రెడ్డి ఫణికుమార్ రెడ్డి శంకరయ్య జనార్ధన్ రెడ్డి కోటారెడ్డి జనార్ధన్ జహంగీర్ శివ తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంటను ప్రారంభించిన ఎమ్మెల్యే సౌమ్య



**నందిగామ జూలై 8 (వార్తప్రభ):** బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు నూతనంగా ఏర్పాటు చేసిన ఇంకుడు గుంట మరియు సైబర్ నేరాలపై అవగాహన కోసం ఏర్పాటు చేసిన ప్రచార రథాన్ని శాసన సభ్యురాలు తంగిరాల సౌమ్య ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్ష కార్యదర్శులు వేటూరి రాము, కాసర్ల లక్ష్మీనారాయణ, రూరల్ డిసిపి బి.లక్ష్మీ నారాయణ, నందిగామ ఏసిపి సి హెచ్. శ్రీనివాసరావు, నందిగామ టౌన్ సీఐ పై. శ్రీను, మోహనరావు, సూర్య వంశీ, మహిత ఎస్సై లు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మునిపెడలో బూత్ కన్వీనర్ల సమావేశం..



**కృత్తివెన్ను జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** తెలుగు దేశం పార్టీ పిలుపుమేరకు పెదన నియోజకవర్గం శాసన సభ్యులు కాగిత కృష్ణ ప్రసాద్ ఆదేశానుసారం కృత్తివెన్ను మండలం మునిపెడ పంచాయితీ లో బుధవారం యూనిట్ ఇన్చార్జి పిన్నెంటి రత్తయ్య సమక్షంలో యూనిట్(32) మునిపెడ చెరుకుమిల్లి మరియు యండపల్లి గ్రామ తెలుగు దేశం పార్టీ నాయకులు మరియు బూత్ కన్వినర్ల సమక్షంలో ఈ సమావేశంజరిగింది. ఈ సమావేశంలో మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి సంక్షేమం గురించి ప్రజలకు తెలియజేయాల్సిన అవసరం వుందని అలాగే పార్టీలో అందరు సమన్వయతో వుండాలని ప్రతిపక్షం ప్రభుత్వం మీద చేస్తున్న విమర్శలను తిప్పికొట్టాలని కోరారు ఈసమావేశంలో రైతులు పార్టీ నాయకులు సమిష్టిగా కాల్వల ద్వారా సమృద్ధిగా నీటిని అందించమని ఏకగ్రీవంగా కోరుతున్నారు ఈ కార్యక్రమములో దాసరి ఆదినారాయణ,పట్టపు రాంబాబు పట్టపు రాధాకృష్ణ కాకర బాలశౌరి పట్టపు నాగబాబు పట్టపు సరస్వతి రావు బత్తుల పూర్ణ పిన్నెంటి గణేష్ కాకర మోహన్ రావు గుమ్మళ్ళ రఘు డి.శివాజి ఎ.శేషుబాబుజే.వి.ఆర్ ఈ.రాంబాబు పిన్నెంటి పాండు కే.ధర్మారావు జే.నాగబాబు దాసరి సుబ్రమణ్యం గంటా బాలమురళీకృష్ణ జె.లక్ష్మీపతి మరియు కూటమి నాయకులు కార్యకర్తలు అధిక సంక్యలో పాల్గొన్నారు.

## ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహానేతకు ఘన నివాళి...



**హనుమాన్ జంక్షన్, జులై 8(వార్తాప్రభ)**దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతిని పురస్కరించుకుని కృష్ణా జిల్లా బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ కన్వీనర్ గూడవల్లి సుధాకర్, జిల్లా వైఎస్సార్సీపీ ఉపాధ్యక్షులు కోడేబోయిన బాబి, గండి చిన్నారావు, గండి వెంకటేశ్వరరావు, మోర్లా ఆంజనేయులు, బుల్లెద్దు ధర్మేంద్ర, దూసరి సుధీర్, రాయి శివపార్వతి, కాటుమాల మోహన్, చంద్ర బుజ్జి, దూసరి రంగమ్మ, బేతాళ మహేష్‌తో పాటు పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని మహానేత చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రజా సంక్షేమానికి జీవితాన్ని అంకితం చేసిన మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను స్మరించుకుంటూ, ఆయన చూపిన బాటలో ప్రజాసేవకు కట్టుబడి ముందుకు సాగాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు.

## ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బారు లక్ష్యం

**ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్**
**గొల్లపూడి ఎమ్మెల్యే కార్యాలయంలో**
**ప్రజాదర్బారు - వినతుల స్వీకరణ**



**ఇబ్రహీంపట్నం, జులై 08 (వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రజా సమస్యల తక్షణమే పరిష్కారం చేయడమే ప్రజాదర్బార్ లక్ష్యమని తెలిపారు మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్. బుధవారం గొల్లపూడి ఎమ్మెల్యే కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజలను నుండి స్వయంగా అర్జీలను స్వీకరించారు. వెంటనే పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. ప్రజల సమస్యలను నేరుగా విని అధికారులకు తక్షణ ఆదేశాలు జారీ చేశారు. అక్కడికక్కడే సమస్యల పరిష్కారం – మిగిలినవి గడువులోగా పూర్తి చేయాలని ఆదేశించారు. సంక్షేమ పథకాలు ప్రతి అర్హ లబ్ధిదారునికి చేరేలా చూడాలి – అధికారులకు సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అలసత్వం వద్దు – బాధ్యతాయుతంగా వ్యవహరించాలి. ప్రజల వద్దకే పాలన – గ్రామాల వారీగా సమస్యల గుర్తించినట్లు తెలిపారు. ప్రజాదర్బారులో మహిళలు, వృద్ధులు, దివ్యాంగులు పాల్గొని వినతులు సమర్పణపాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు పాల్గొన్నారు.

## ఎస్.ఐ.ఆర్. ప్రక్రియపై బిఎల్ఎ ల్లతో సమావేశం

**కంకిపాడు జులై (వార్తా ప్రభ, ప్రతినిధి)**మండల కేంద్రమైన కంకిపాడులో కంకిపాడు యూనిట్ ఇంచార్జ్ దేవినేని రాజా ఎస్ ఐ ఆర్ కార్యక్రమం పై బిఎల్ఎలతో సమావేశం నిర్వహించారు. నూతన ఓట్లు తీసివేతలు తదితర అంశాలపై అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్క ఓటర్ ను కలిసి కొత్తగా పెళ్లైన వారి ఓట్లు చేర్చుట అత్తింటి వారి ఇంటికి వెళ్లిన ఆడపడుచుల ఓట్ల బదిలీ తదితర అంశాలపై సమగ్రంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఎస్. ఐ.ఆర్ ప్రక్రియ పూర్తయ్య సమయానికల్లా అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు ఉండేలాగా బాధ్యతగా పనిచేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో యూనిట్ ఇంచార్జ్ లు గొంది శ్రీనివాస్ ప్రసాద్ ,మద్దాలి సాయి బాబు,మదన్ మోహనరావు ,మండల అధ్యక్షులు జంపాని వెంకరేశ్వరావ్ , గ్రామ పార్టీ అధ్యక్షులు చిట్టూరి నాగేశ్వరావు, కాకుమాను రమేష్ గారు, వీరంకి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.



# “తల్లికి వందనం” పొందాలంటే విద్యార్థులు బ్యాంకు ఖాతా ప్రారంభించాలి

- ఎన్పీసీఐ మ్యాపింగ్ పూర్తి చేసుకోవాలి.
- పెండింగ్ ప్రక్రియలను పూర్తి చేయాలి.
- సాంఘిక సంక్షేమ శాఖ డి డి షేక్ షాహిద్ బాబు.



**మచిలీపట్నం జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న “తల్లికి వందనం” పథకం ద్వారా అర్హులైన విద్యార్థులకు ఆర్థిక సహాయం అందించేందుకు జిల్లాలో ప్రత్యేక చర్యలు చేపట్టినట్లు సహాయ సంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ, కృష్ణా జిల్లా షేక్ షాహిద్ బాబు తెలిపారు. తల్లికి వందనం పథకం లబ్ధి పొందేందుకు అర్హులైన ఇంటర్మీడియట్ ఎస్సీ విద్యార్థులు వెంటనే తమ పేరిట బ్యాంకు ఖాతా ప్రారంభించుకోవడంతో పాటు, ఇప్పటికే బ్యాంకు ఖాతా కలిగిన విద్యార్థులు ఆధార్ సీడింగ్, ఎన్పీసీఐమ్యాపింగ్ ప్రక్రియలను ఆలస్యం చేయకుండా పూర్తి చేసుకోవాలని సూచించారు. ఈ ప్రక్రియ పూర్తయిన విద్యార్థులకే ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయం నేరుగా బ్యాంకు ఖాతాల్లో జమ అవుతుందని తెలిపారు. జిల్లాలో పెండింగ్ కేసులను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టినట్లు పేర్కొన్నారు. 2-7-2026 నాటికి 4,230 పెండింగ్ కేసులు ఉండగా, క్షేత్రస్థాయిలో చేపట్టిన ప్రత్యేక చర్యల ఫలితంగా 6-07-2026 నాటికి వాటిని 1,477కు తగ్గించడం జరిగిందని తెలిపారు. జిల్లాలోని అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ అధికారులు (ఏ ఎస్ డబ్ల్యూ ఓ లు), వార్డెన్లు, వెల్ఫేర్ అండ్ ఎడ్యుకేషన్ అసిస్టెంట్లు (డబ్ల్యూ ఈ ఏ ), కళాశాలల యాజమాన్యాలు పరస్పర సమన్వయంతో ప్రతి అర్హత కల్గిన విద్యార్థిని వ్యక్తిగతంగా సంప్రదించి, బ్యాంకు ఖాతా ప్రారంభించడం, ఆధార్ సీడింగ్, ఎన్పీసీఐ మ్యాపింగ్ తదితర పెండింగ్ ప్రక్రియలను అత్యవసరంగా పూర్తి చేయించి, “తల్లికి వందనం” పథకం ప్రతి అర్హత కల్గిన విద్యార్థికి అందేలా ప్రత్యేక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అర్హులైన విద్యార్థులందరూ ఆలస్యం చేయకుండా తమ బ్యాంకు ఖాతా, ఆధార్ సీడింగ్, ఎన్పీసీఐ మ్యాపింగ్ వివరాలను వెంటనే పూర్తి చేసుకొని ప్రభుత్వం అందిస్తున్న “తల్లికి వందనం” పథకం ప్రయోజనాన్ని పొందాలని సహాయ సంచాలకులు, సాంఘిక సంక్షేమ శాఖ, కృష్ణా జిల్లా షేక్ షాహిద్ బాబు విజ్ఞప్తి చేశారు.

# నందిగామలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**నందిగామ జులై 8 వార్త ప్రభ** బుధవారం స్థానిక గాంధీ సెంటర్లో మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను మాజీ శాసనసభ్యులు మొండితోక జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో వైసీపీ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ముందుగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మాజీ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ఆధ్వర్యంలో రాజశేఖర్ రెడ్డి గారి జన్మదిన కేకును కట్ చేసి, చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పార్టీ నాయకులు పారుపల్లి హరిబాబు ఏర్పాటుచేసిన పేదలకు అన్నదానా కార్యక్రమాన్ని డాక్టర్ జగన్మోహనరావు ప్రారంభించి, పేదలకు అన్న వితరణ చేశారు. ఈ సందర్భంగా జగన్మోహనరావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రాజశేఖరరెడ్డి పాలనను స్వర్ణయుగంగా అభివర్ణించారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్మెంట్ ఉచిత విద్యుత్తు, వంటి పథకాలు తర్వాత వచ్చిన ప్రభుత్వాలకు ఆదర్శంగా నిలిచాయని పేర్కొన్నారు. తర్వాత కాలంలో ఆయన తనయుడు జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజల సర్వతోముకాభివృద్ధి కోసం పరిపాలన చేశారని పేర్కొన్నారు. పేద ప్రజల గుండెచప్పుడు వైయస్సార్ అని, నేటికీ ప్రజలు, నాయకులు ఆయన నామస్మరణ చేస్తున్నారని,ఆయన ప్రవేశపెట్టిన పథకాలు ఫీజు రియంబర్స్మెంట్ ,ద్వారా లబ్ధి పొందిన ఎంతోమంది విద్యార్థులు నేడు ఉన్నత స్థానాల్లో ఉన్నారని తెలిపారు. కుటుంబంలో ప్రతి ఒక్కరికి రాజశేఖర్ రెడ్డి గారి, తర్వాత జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాల ద్వారా లబ్ధి జరిగిందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా నాయకులు అందరూ వైయస్ రాజశేఖర్ రెడ్డిని స్మరించకుంటు ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో నందిగామ నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వైస్సార్ గారి అభిమానులు , వైఎస్ఆర్సిపి అనుబంధ విభాగాల నాయకులు, పలువురు కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

# రెండేళ్లుగా ఇసుకాసురుల రాజ్యం... ఇప్పుడు పోలీసుల మెరుపుదాడులు

## రెవెన్యూ నిద్రలోనా...? చంద్రగిరిలో అక్రమ ఇసుక మాఫియాపై ప్రశ్నల వర్షం



**చంద్రగిరి: జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**తిరుపతి జిల్లా చంద్రగిరి మండలంలో రెండేళ్లుగా స్వర్ణముఖీ నది నుంచి యథేచ్ఛగా సాగుతున్న అక్రమ ఇసుక రవాణాపై ఎట్టకేలకు పోలీసులు మెరుపుదాడులు నిర్వహించడం స్థానికంగా తీవ్ర చర్చనీయాంశమైంది. ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుకను తరలిస్తున్న ఎనిమిది ట్రాక్టర్లను పోలీసులు పట్టుకుని సీజ్ చేసి చంద్రగిరి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. మరో రెండు ట్రాక్టర్లు తప్పించుకున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ దాడులతో అక్రమ ఇసుక మాఫియాలో ఒక్కసారిగా కలకలం రేగింది. అయితే ప్రజల్లో మాత్రం మరో ప్రశ్న బలంగా వినిపిస్తోంది. ఇంతకాలం రెవెన్యూ అధికారులు ఏమి చేస్తున్నారు? ప్రతిరోజూ వందలాది ట్రాక్టర్లు నది నుంచి ఇసుక తరలిస్తుంటే సంబంధిత శాఖలు ఎందుకు పట్టించుకోలేదని స్థానికులు నిలదీస్తున్నారు. అక్రమ ఇసుక రవాణా బహిరంగ రహస్యంగా మారినా, అధికారుల నిర్లక్ష్యం వల్లే ఇసుక మాఫియా మరింత రెచ్చిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. మరోవైపు, ప్రజాప్రతినిధుల పర్యవేక్షణ కూడా ప్రశ్నార్థకంగా మారింది. ఇప్పుడు పోలీసులు రంగంలోకి దిగి ట్రాక్టర్లను సీజ్ చేయడంతో ఇసుకాసురుల గుండెల్లో గుబులు మొదలైంది. సీజ్ చేసిన ట్రాక్టర్లను విడిపించుకునేందుకు రాజకీయ పలుకుబడి వినియోగించే ప్రయత్నాలు జరుగుతున్నాయనే ప్రచారం కూడా జోరుగా సాగుతోంది. ఇకపై మండలంలో అక్రమంగా ఇసుక, గ్రావెల్ తరలింపుపై ప్రత్యేక నిఘా కొనసాగుతుందని పోలీసులు హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి ఇసుక తరలిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అయితే ఒకరోజు దాడులతో సమస్య పరిష్కారం కాదని, అక్రమ ఇసుక మాఫియాకు అండగా నిలుస్తున్న వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని, రెవెన్యూ-–పోలీస్ శాఖలు సమన్వయంతో నిరంతర తనిఖీలు నిర్వహించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అక్రమ ఇసుక రవాణాపై మొదలైన ఈ చర్యలు నిరంతరం కొనసాగితేనే చంద్రగిరిలో ఇసుక మాఫియాకు పూర్తిస్థాయిలో అడ్డుకట్ట పడుతుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

## దివంగత మాజీ సీఎం వైయస్సార్ కు ఘన నివాళి



**గన్నవరం, జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** బుద్ధవరం రోడ్డులోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యా లయంలో నిర్వహించిన దివంగత మాజీ ముఖ్యమంత్రి, ప్రజానేత డా. వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకల్లో డా. వల్లభనేని వంశీ పాల్గొని, డా. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన వైఎస్సార్ ప్రజాసేవ, సంక్షేమ పాలనను స్మరించుకుంటూ, ఆయన ఆశయాల సాధనకు కట్టుబడి పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు మరియు అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**కోడూరు ,జులై 8 (వార్తా ప్రభ):**కోడూరు గ్రామపంచాయతీ పరిధిలోని దింటిమేరక గ్రామంలో, యర్రరెడ్డిపాలెం వంతెన సెంటర్, కోడూరు ప్రధాన సెంటర్లో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అవనిగడ్డ నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాలలో కోడూరు మండలం జడ్పిటిసి యాదవరెడ్డి వెంకట సత్యనారాయణ, ఎంపీటీసీ బడే హేమగంగాధర్, మండల కన్వీనర్ పరిశే మాధవరావు, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న ప్రసాద్, మండల ఉపాధ్యక్షులు మాలే నరేష్, కోడూరు మండలం యూత్ అధ్యక్షులు బండే నాగరాజు, , కోట సుబ్రహ్మణ్యం పలువురు పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈదా ప్రదీప్ కుటుంబ సభ్యులను పరామర్శించిన కొరియర్ శీను....



**కృత్తివెన్ను జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)**కృత్తివెన్ను మండల జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి ఈదా ప్రదీప్ తండ్రి ఈదా కుమార్ (నల్లబాబు) ఇటీవల స్వర్గస్తులైనా సంగతి విధితమే తాడివెన్ను గ్రామంలోని ఈదా ప్రదీప్ నీ బుధవారం కలిసి వారి కుటుంబాన్నీ పరామర్శించి సానుభూతి తెలిపి మనోధైర్యం తెలిపిన కొరియర్ శ్రీనుఈ కార్యక్రమంలో రాష్ట్ర మత్స్యకార వికాస విభాగ కార్యదర్శి ఒడుగు ప్రభాస్ రాజు, కృత్తివెన్ను మండల ప్రెసిడెంట్ తిరుమాని రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శి వివియన్ నరేష్ కొప్పినేటి, కాజ మణికంఠ కార్యదర్శి తెలగంశెట్టి ఏడుకొండలు కొప్పినేటి ఆదిశేషు గ్రామ అధ్యక్షుడు పులగం శ్రీను ఇంటి కిరణ్ ఏలుబంటి క్రిష్ణ పాశం ఆదిశేష రావు బండ్రెడ్డి నాగబాబు కార్యదర్శులు అడ్డాల శేఖర్ డోకిన సతీష్ తిరుమాని ముత్యాల రాజు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు

## రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధిగా ఏ గోపాల్ రావు..



**కూకట్ పల్లి,జూలై8 (వార్తాప్రభ):**రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధ్యక్షులు వనపల్లి శ్రీనివాస్ రెడ్డి శేరిలింగంపల్లి నియోజకవర్గం కు చెందిన ఏ గోపాల్ రావు రంగారెడ్డి జిల్లా అర్బన్ బిజెపి అధికార ప్రతినిధిగా నియమించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ బిజెపి పార్టీలో కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు పదవులు దక్కుతాయని పేర్కొన్నారు. అలాగే అందరినీ కలుపుకొని బిజెపి పార్టీనీ బలోపేతం చేసి రానున్న గ్రేటర్ ఎన్నికలలో బిజెపి పార్టీ విజయం కోసం కృషి చేయాలని సూచించారు. అనంతరం గోపాలరావు మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి పార్టీ తనకు పదవిని కట్టబెట్టినందుకు బిజెపి బలోపేతానికి శాశ్వతుల కృషి చేస్తానని పేర్కొన్నారు.

## అన్నదానం కు 50 వేల 116/ రూపాయలు విరాళం....



**పెనుగంచిప్రోలు, జూ లై 8( వార్త ప్రభ )** శ్రీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం లో జరుగు అన్నదానం కు నెల్లూరు జిల్లా ఆత్మకూరు మండలం నెల్లూరు పాలెం గ్రామ వాస్తవ్యులు ఆలయ కార్య నిర్వహణ అధికారి జీవిడిన్ లీలా కుమార్ సూచనల మేరకు చెరుకూరు శివప్రసాద్ పావని దంపతులు వారి కుమారుడు రాజ్ కిషన్ వారి కుమార్తె చిరంజీవి బ్రాహ్మణి పుట్టినరోజు సందర్భంగా 50,116 రూపాయలు విరాళముగా ఆలయ ఏఈవో జంగం శ్రీనివాసర రావు అన్నదానం విభాగము మన్నెం నరసయ్య సమక్షంలో అందజేశారు, వారికి ఆలయ ఇన్స్పెక్టర్ బద్దుల కృష్ణమోహన్ ఆలయ అర్చకులు వేద పండితులచే వేద ఆశీర్వచనం చేసి అమ్మవారి శేష వస్త్రములు తీర్థప్రసాదములు అందజేసినారు..

## ప్రజల కోసం ప్రతిక్షణం పరితపించిన వైయస్ఆర్

**వైయస్ఆర్ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు**





**ఇబ్రహీంపట్నం, జులై 08(వార్తా ప్రభ ప్రతినిధి):** ప్రజల కోసం ప్రతిక్షణం పరితపించిన వైయస్ఆర్ అని ఇబ్రహీంపట్నం వైసీపీ నేతలు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి మహానేత డా.వై.యస్.రాజశేఖర్ రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా ఇబ్రహీంపట్నం, కొండపల్లి పట్టణం, మండల పరిధిలోని గ్రామాల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ లో కొండపల్లి మున్సిపాలిటీ వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వేడుకలు సెంటర్,గాంధీ బొమ్మ వద్ద వై.యస్.ఆర్ చిత్రపటానికి పూలలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ జోగి రాము మాట్లాడుతూ నిరంతరం ప్రజల సంక్షేమానికి తప్పించిన నాయకుడు వైయస్సార్ అన్నారు. ఆయన మరణించిన తర్వాత ఆ వార్త వేలాది గుండెలు ఆగేలా చేసిందని, అలాంటి గొప్ప వ్యక్తి వైయస్సార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు, మహిళా నాయకులు,కార్యకర్తలు, అభిమానులు. కేతనకొండ గ్రామంలో వైఎస్ఆర్సిపి మండల అధ్యక్షులు రెంటపల్లి నాగరాజు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో కో-ఆప్షన్ సభ్యులు పఠాన్ నాగుల్ మీరా, స్థానిక వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## కమిటీల ఏర్పాటుకు జనసేన సన్నాహాలు..

**నలుగురితో ఆడహాక్ కమిటీ ఏర్పాటు**
**స్థానిక ఎన్నికలే టార్గెట్**



**పెడన జులై 8 :(వార్తా ప్రభ ప్రతినిధి)** ఇప్పటివరకు సంస్థాగతంగా ఎలాంటి కమిటీలు లేని జనసేన పార్టీ నిర్మాణం పై దృష్టి కేంద్రీకరించింది. ఇందులో భాగంగా గ్రామస్థాయి నుంచి కమిటీల ఏర్పాటుకు సన్నాహాలు ప్రారంభించింది. ఇందుకోసం సమాచార సేకరణ నిర్మాణ సారథులు ను ఎంపిక చేశారు. వారి ద్వారా వివిధ పదవులకు గాను దరఖాస్తులను స్వీకరించారు. ఇలా ఉండగా పెడన పట్టణ స్థాయిలో కమిటీలు ఏర్పాటుకు నాయకత్వం రంగంలోకి దిగింది. బందరు ఎంపీ బాలసౌరి అనుచరుడు గరికపాటి శివ ఈ కమిటీ ఏర్పాటుపై దృష్టి పెట్టారు. స్థానిక జనసేన నాయకుడు వరుదు రామకృష్ణ నివాసంలో నాయకులు కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేశారు. గత మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ నుంచి మట్టా శివ పావని కౌన్సిలర్ గా ఎన్నికయ్యారు. రానున్న ఎన్నికల్లో ఈ సంఖ్యను మరింత పెంచేందుకు నాయకులు ఆలోచన చేశారు. ఎన్ని అనేది ప్రస్తుతానికి స్పష్టత లేదు. ఎంపీ బాలసౌరి అనుచరుడు గరికపాటి శివ నాయకులు కార్యకర్తలకు దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమం లో గరికపాటి శివ నల్లమోతు రఘురామ్ వరుదు రామకృష్ణ మట్టా శివపావని కూనపరెడ్డి రంగయ్య పత్తిపాటి జయకృష్ణ ఎం డి షఫీ కొండయ్య భూపతి చిల్లంకుర్తి సాంబశివరావు దాసరి సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాజ్యోతి లో ఘనంగా జరిగిన వై ఎస్ ఆర్ 77 వ జయంతి వేడుకలు



**హనుమాన్ జంక్షన్, జూలై 8(వార్తాప్రభ)**మహా నేత, ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా హనుమాన్ జంక్షన్ ఆశాజ్యోతి లో బాపులపాడు మండల వైస్ ఎం పి పి చందు రమాదేవి,శ్రీనివాసరావు ఆధ్వర్యంలో వై ఎస్ ఆర్ సి పి నాయకులు కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా చందు శ్రీనివాసరావు, రమాదేవి దంపతులు ఆశాజ్యోతి దివ్యాంగులకు విందు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి పి యరగొర్ల నగేష్, జెడ్ పి టీ సి కొమరవల్లి గంగా భవానీ,అప్పన ప్రసాద్,నన్నపనేని చలపతిరావు,పండు నాగార్జున,పడకల కోటేశ్వరరావు, చెన్నుబోయిన శివయ్య, కొమరవల్లి థామస్, గరికపాటి ప్రసాద్,చందు శివ,ఆశాజ్యోతి నిర్వాహకులు మరీదు వెంకటస్వామి, మాధవీలత తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు వై ఎస్ ఆర్ పేద ప్రజలకోసం చిరస్థాయిగా నిలిచి ఉన్న సంక్షేమ పథకాలను వివరించారు.

# అందరి మంచి కోసం.. ప్రజలు, అధికారులతో కలిసి విన్నింగ్ టీమ్ గా పనిచేస్తున్నాం..

● మోటూరు సబ్ స్టేషన్లో రూ.1.16 కోట్లతో 5 ఎం.వి.ఏ అదనపు ట్రాన్స్ఫార్మర్ ప్రారంభించిన ఎమ్మెల్యే వెనిగండ్ల రాము..



**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** కూటమి ప్రభుత్వంలో ప్రజలకు ఉపయోగపడే పనులు చేస్తూ ముందుకు సాగుతున్నామని, అధికారులు, ప్రజలు అందరం విన్నింగ్ టీమ్ గా కలిసి పనిచేస్తున్నందుకు సంతోషంగా ఉందని ఎమ్మెల్యే రాము అన్నారు. గుడివాడ రూరల్ మండలం మోటూరు సబ్స్టేషన్ ప్రాంగణంలో రూ.1.16 కోట్ల నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన 5 ఎం.వి.ఏ అదనపు ట్రాన్స్ఫార్మర్ ను గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాము మాట్లాడుతూ కోటి 16 లక్షల రూపాయల వ్యయంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో 5 ఎం.వి.ఏ ట్రాన్స్ఫార్మర్ ను ఏర్పాటు చేయడం సంతోషకరమన్నారు. ఈ నూతన ట్రాన్స్ఫార్మర్ తో ఐదు గ్రామాల పరిధిలోని 2600 పైగా గృహాలు, 450 పైగా ఆక్వా మరియు వాణిజ్య కనెక్షన్లకు నాణ్యమైన విద్యుత్ సరఫరా అందుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత గుడివాడ నియోజకవంర్గంలో దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న విద్యుత్ సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు. గుడివాడలో ఒక మోడల్ విద్యుత్ సబ్స్టేషన్ నిర్మాణం ప్రారంభమైందని, నందివాడ మండలంలో త్వరలో మరో సబ్స్టేషన్ మంజూరు అవుతుందని పేర్కొన్నారు. విద్యుత్ శాఖ ఈ.ఈ. జి.బి శ్రీనివాసరావు, డి.ఈ. బాబీరాజు, గుడివాడ మార్కెట్ యార్డ్ చైర్మన్ రవికుమార్, మండల టిడిపి అధ్యక్షుడు వాసే మురళీ, జగన్మోహన్రావు, టిడిపి నాయకులు కొడాలి రామరాజు, బసవ పున్నయ్య, అంగడాల వీర్రాజు, కాటూరి శివాజీ, కొలుసు భార్గవ్, ఉంగరాల శ్రీనివాసరావు, బండి జనార్ధన్ రావు, కటారి ప్రసాద్, నాగరాజు, చీకటి శేషగిరిరావు, గంట బాలాజీ, శనక్కాయల జనార్ధన్ రావు, జెఎస్పి సాయి, గొర్రె రంగడు, వీ. సురేష్, సులోచన రావు, గంట శివ, ఎండిఓ విష్ణు ప్రసాద్, ఏ.ఈ. లు సూర్య ప్రకాష్ రావు, ఉష, బ్రహ్మానందరావు, శ్రీహరి, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 10 తేదీన జరిగే బీసీల మహా ధర్నాకి తరలిరండి..!

**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** బీసీల మహా ధర్నా కార్యక్రమానికి విజయవంతం చేయాలని బీసీ సంఘ ఐక్యవేదిక అధ్యక్షులు రావులకొల్లు వెంకట మల్లేశ్వరరావు బుధవారం బీసీ సంఘ కార్యాలయంలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఏపీ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈనెల పదో తేదీన విజయవాడ ధర్నా చౌక్ చేస్తున్నట్లుగా చెప్పారు. ఉదయం 10 గంటల నుంచి ఐదు గంటల వరకు కొనసాగుతుందన్నారు. 1.స్థానిక సంస్థల్లో బీసీల రిజర్వేషన్ల జనాభా దామాషా ప్రకారం కనిపించాలి. 2.బీసీల రక్షణ చట్టం తీసుకురావాలి. 3.బీసీల రిజర్వేషన్ ఖరారు తర్వాతే స్థానిక సంస్థలు ఎన్నికలు జరపాలి. తదితరాంశాలపై మహా ధర్నా ఉంటుందని చెప్పారు. బీసీ కుల సంఘాలు వారు, ప్రజాస్వామ్యవాదులు ఈ మహా ధర్నాలో పాల్గొని జయప్రదం చేయవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో బోయిన సోమశేఖర రావు, అగస్త్య ఆది విష్ణు, నైనవరపు శేషుబాబు, మండాడి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## పెడనలో మాజీ సీఎం రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**పెడన,జూలై 8 (వార్తాప్రభ) :** పెడన పట్టణం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు అపర భగీరధుడు దివంగత నేత రైతు బాంధవుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి సందర్భంగా బుధవారం పెడన పార్టీ కార్యాలయం నందు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఉప్పాల రాము అనంతరం పెడన పట్టణంలో ఉన్న పలు వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు కూడా ఉప్పాల రాము నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పెడన నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు గరికపాటి రామానాయుడు కొండవీటి నాగబాబు దావు భైరవలింగం జన్ను నాగమల్లేశ్వరావు మాదాసు బాబురావు వన్నెం రెడ్డి మహంకాళరావు బండారు మల్లి బళ్ళ గంగయ్య గుడిసేవ శ్రీను పిచ్చుక సతీష్ జయేష్ కోమట్ల అనిల్ వన్నం శ్రీలత రహేతున్నీసా నాయకులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు...

## అచ్చయ్య వారి పాలెం క్యాన్సర్ బాధిత బాలుడికి 30 వేలు అందజేత



**పెడన,జూలై 8 (వార్తాప్రభ) :** పెడన మండలం ఆచయ్యవారి పాలెం గ్రామం లోని కృష్ణ జిల్లా తెలుగు దేశం పార్టీ ప్రధాన కార్యదర్శి కానూరు హై స్కూల్ స్కూల్ అభివృద్ధి కమిటీ చైర్మన్ గోపు సత్యనారాయణ ఆధ్వర్యంలో పిప్పళ్ల మౌనిక కుమారుడు పిప్పళ్ళ శివ కార్తిక్ కు 30 వేల రూపాయలను అందచేశారు.పిప్పళ్ల శివ కార్తిక్ వయస్సు 6 సంవత్సరాలు. ఈ విద్యార్థి గత కొంతకాలంగా క్యాన్సర్ అనే వ్యాధితో బాధ పడుతున్నాడు. ఈ బాధను చూసి చలించిన పదవ తరగతి 2016 బ్యాచ్ కి చెందిన 20 మంది విద్యార్థులు 20 వేల రూపాయలు,గోపు సత్యనారాయణ గారు 10 వేల రూపాయలు అందరూ కలిసి వైద్య ఖర్చుల నిమిత్తం 30 వేల రూపాయలు అందచేశారు. క్యాన్సర్ లాంటి వ్యాధితో బాధ పడుతున్న కుటుంబానికి మేము అండగా ఉంటామని పదవ తరగతి బ్యాచ్ కి చెందిన పూర్వపు విద్యార్థులు తెలిపారు ఈ కార్యక్రమంలో బొలిశెట్టి నాని వీర చిన్న గమ్మిడి శ్రీనివాసరావు మరుబోయిన శంకర్ మరుబోయిన శ్రీనివాసరావు సిద్దిరెడ్డి కొండ, పదవ తరగతి 2016బ్యాచ్ విద్యార్థులు హై స్కూల్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసిన అనంతరం నియోజక వర్గ పార్టీ ఇన్చార్జి అన్నా రాంబాబు కు స్వీట్స్ తినిపించిన పార్టీ నాయకులు డాక్టర్ మీర్జా షబీషిర్ ఆలీబెగ్, వెన్నా హనమారెడ్డి తదితరులు

–మార్కాపురం,జూలై 8 (వార్తాప్రభ) :

## కలెక్టర్ ఎదుట రైతుల ఫిర్యాదులు

● వ్యవసాయ అధికారి పై చర్యలకు కలెక్టర్ హామీ



**పెనుగంచిప్రోలు,జూలై 8 (వార్తాప్రభ) :** ఎన్ టీ ఆర్ జి ల్లా కలెక్టర్ లక్ష్మి షా పెనుగంచిప్రోలు గ్రామం లో బుధవారం పర్యటించి రైతు లతో సమావేశం అయ్యారు. ప్రభుత్వం అందిస్తున్న పథకాల పై వారి అభిప్రాయాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి సుబ్బా రామి రెడ్డి పై రైతులు పలు ఆరోపణలు చేశారు.ఫిర్యాదులను స్వీకరించిన కలెక్టర్ వెంటనే విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకుంటామని రైతు లకు హామీ ఇచ్చారు.

## దివంగత మాజీ సి.ఎం. డాకర్ట్ వై యస్ జయంతి సందర్భంగా ఆసుపత్రి లో రోగులకు పండ్లు, పాలు, రొట్టెలు పంపిణీ



**పెనుగంచిప్రోలు,జూలై 8 (వార్తాప్రభ) :** దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖరరెడ్డి 77వ జయంతిని పురస్కరించుకొని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బత్తుల రామారావు ఆధ్వర్యంలో మండల నాయకులు వూట్ల నాగేశ్వరరావు చేతుల మీదుగా పెనుగంచిప్రోలు గ్రామంలోని స్థానిక ప్రాదమిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు పండ్లు పాలు రొట్టెలు పంపిణీ చేయడం బుధవారం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ వై ఎస్ ఆర్ కాం గ్రెస్ పార్టీ అధ్యక్షులు గుడిమెట్ల శంకర్, నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు దేరంగుల శ్రీనివాసరావు , నియోజకవర్గ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు మెండెం దాసు, జిల్లా బీసీ సెల్ కార్యదర్శి కోనంగి ముక్కంటి, మండల ఉపాధ్యక్షులు తమ్మిశెట్టి సోమయ్య, మండల సోషల్ మీడియా కన్వీనర్ నల్లబోతుల వెంకటేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు రవి, గ్రామ ప్రచార విభాగం అధ్యక్షులు వేముల గోవర్ధన్, గ్రామ పంచాయతీ రాజ్ విభాగం అధ్యక్షులు చింతల రమేష్, గ్రామ సోషల్ మీడియా కన్వీనర్ ధార గౌతమ్ నాయకులు నందిగం నరేష్ తదితరులు పాల్గొన్నారు

# గుడివాడలో ఘనంగా వైయస్ రాజశేఖర రెడ్డి జయంతి వేడుకలు





**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** పట్టణంలోని వైయస్సార్ సీపీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 77వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. మాజీ మంత్రి కొడాలి నాని ఈ వేడుకల్లో పాల్గొని వైఎస్ఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కొడాలి నాని మాట్లాడుతూ గుడివాడ అభివృద్ధిలో వైఎస్ఆర్ పాత్ర మరువలేనిదని, ఆయన చొరవ వల్లే వేలాది మందికి సొంతింటి కల నిజమైందని నాని పేర్కొన్నారు. అలాగే గుడివాడకు కొత్త త్రాగునీటి చెరువు నిర్మాణానికి ఆయన చేసిన కృషిని కొనియాడారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి పాలనను 'స్వర్ణయుగం'గా భావించే ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా, ఆయన తనయుడు వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి 'నవరత్నాల' రూపంలో సంక్షేమ పథకాలను పకడ్బందీగా అమలు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి సీనియర్ నాయకులు పాలేటి చంటి, ఎం వి నారాయణరెడ్డి, కొంకితల ఆంజనేయ ప్రసాద్, షేక్ సయ్యద్, కె వి ఎస్ ప్రసాద్, క్రేన్ బాబి, జ్యోతుల సత్యవేణి, జ్యోతుల మణికంఠ, చింతా నాని, తాజుద్దీన్, జోషి, లోయ రాజేష్, అగస్త్య కృష్ణమోహన్, నయనవరపు శేషు, చుండూరి శేఖర్, ఎస్ కే బాజీ, కరీముల్లా బెగ్, హారిక, రమేజా సురేఖ, కళావతి, మామిళ్ళ ఎలీషా, గంటా శీను, అడపా పండు, నరేంద్ర, రమణ కుమార్, కలపాల కిరణ్, కాజా, షాకీర్, మహమ్మద్ యాకూబ్, బారి, ఖాదర్ బెగ్, బాజాని, జిఎస్టి భాష, అస్లాం, కరీముల్లా, మహమ్మద్ బేగ్, ఖాజా బేగ్, కాజా ఖాన్, గుదే రవి, కొడాలి శివ, కోటప్రోలు నాగు, మెండా కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

**గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పౌష్టికాహార పంపిణీ.. :** దివంగత ముఖ్యమంత్రి, పేదల పెన్నిధి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 77వ జయంతి సందర్భంగా గుడివాడలో వైఎస్సార్సీపీ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు మిన్నంటాయి. గుడివాడ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించిన వైఎస్సార్సీపీ నాయకులు మండలి హనుమంతరావు, వైసీపీ యువజన విభాగం జిల్లా అధ్యక్షుడు మెరుగుమాల కాళీ హాస్పిటల్ ఆవరణలోని వైయస్సార్ విగ్రహానికి నివాళులర్పించారు. ఈ క్రమంలో బొర్రా రవి, కలపాల కిరణ్ల నేతృత్వంలో రోగులకు పండ్లు, పౌష్టికాహారాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్, గంటా శ్రీనివాస్, మామిళ్ల ఎలీషా, ఎస్ కే బాజీ, లోయ రాజేష్, పిన్నమనేని రాఘవేంద్రరావు, కె వి ఎస్ ప్రసాద్, గుదే రవి, కొడాలి శివ, తోట సాయి, నీరుడు ప్రసాద్, అర్జా అనిల్, చింతా నాని, హారిక, రమిజా, సురేఖ, కళావతి తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తున్నందునే రావణ్ ను కక్షపూరితంగా అరెస్టు..!



**గుడివాడ,జూలై 8 (వార్తాప్రభ) :** సోషల్ మీడియా యాక్టివిస్ట్ రావణ్ అరెస్టు వ్యవహారంపై మాజీ మంత్రి, వైఎస్సార్సీపీ నేత కొడాలి నాని తీవ్రస్థాయిలో స్పందించారు. రావణ్ టిడిపికి అనుకూల వ్యక్తి అని, లోకేష్, బాలకృష్ణ, చంద్రబాబులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నాడని కొడాలి నాని పేర్కొన్నారు. అందుకే ఆయన టిడిపి నేతలపై ఎప్పుడూ విమర్శలు చేయలేదని, టిడిపి నేతలు కూడా ఆయనపై ఎటువంటి కేసులు పెట్టలేదని గుర్తు చేశారు. ఏడాది కాలంగా పవన్ కళ్యాణ్ పై విమర్శలు చేస్తున్నందునే రావణ్ ను కక్షపూరితంగా అరెస్టు చేశారని, జనసేన నేతలు పోలీసు స్టేషన్ల వద్ద దాడులకు ప్రయత్నించి ఆయనపై కేసులు పెట్టించారని ఆరోపించారు. ప్రభుత్వం తమ తప్పులను ఎత్తిచూపిన వారిని ఉప్మా, ఇడ్లీ అంటూ కొత్త చట్టాలను అడ్డుపెట్టుకుని జైల్లో పెడుతోందని, ఇది ప్రజల గొంతు నొక్కే ప్రయత్నమని నాని విమర్శించారు. మెజిస్ట్రేట్ బెయిల్ ఇస్తే, కొత్త చట్టాలు తీసుకురావడం ఈ ప్రభుత్వ నిరంకుశత్వానికి నిదర్శనమని అన్నారు. నచ్చని వ్యక్తులను పోలీస్ స్టేషన్లలో ఇబ్బంది పెట్టే టిడిపిని ప్రజలు ఇప్పుడు బూడిద పార్టీ అని పిలుస్తున్నారని ఎద్దేవా చేశారు. గొడ్డలి పార్టీ అంటూ జగన్మోహన్ రెడ్డిని విమర్శిస్తున్న చంద్రబాబుకు రోజులు దగ్గరపడ్డాయని హెచ్చరించారు. రావణ్ వైసిపి వ్యక్తి అని టిడిపి పేటియం బ్యాచ్, ఎల్లో మీడియా తప్పుడు ప్రచారం చేస్తున్నాయని, అసత్య కథనాలతో వైఎస్సార్సీపీకి ముడిపెట్టే ప్రయత్నం చేస్తున్నారని కొడాలి నాని మండిపడ్డారు. తాము అధికారంలో ఉన్నప్పుడు కానీ, ప్రతిపక్షంలో ఉన్నప్పుడు కానీ, ఎవరైనా విమర్శలు చేస్తే తాము సహించామని, కానీ ప్రస్తుత ప్రభుత్వం భిన్న స్వరాలను అణిచివేస్తోందని ఆయన స్పష్టం చేశారు.

## ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో అధికారులు క్లస్టర్ ఇంచార్జిలు బిజీ బిజీ





**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో ఎస్ ఐ ఆర్ కార్యక్రమంలో భాగంగా నూతన ఓట్లు చేర్పులు చనిపోయిన ఓటు తొలగింపు పెళ్లి చేసుకుని తరలి వెళ్లిన ఆడపడుచుల ఓట్లు బదిలీ పుట్టింటి నుండి అత్తవారిలైన స్థానిక గ్రామ కుటుంబాలలో అడుగుపెట్టిన ఆడపడుచుల ఓట్లు బదిలీ చేయుచుట తదితర విషయాలను సిస్టం ప్రకారం జరిగే ప్రక్రియను పర్యవేక్షిస్తున్న వైనం తెలియ వచ్చింది. మండల తాసిల్దార్ కే లక్ష్మీ కళ్యాణి, రీ సర్వే డి టి విజయభాస్కర్, ఆర్ ఐ సుజాత, టిడిపి విస్సన్నపేట( సెవెన్) క్లస్టర్ ఇంచార్జ్ నెక్కలపు శ్రీనివాసరావు (డాబా శ్రీను ), జిల్లా టిడిపి ఆర్గనైజేషన్ సెక్రటరీ ఏ రాధాకృష్ణ, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు సంబారు నాగలక్ష్మి వెంకట ముత్యం దంపతులు,సీనియర్ టిడిపి నాయకులు రామినేని రామారావు, కేజీ భవాని తదితరులు ప్రజలలోనే ఉండటం కోసమేరుపుగా చెప్పుకోవచ్చు.

## కాంగ్రెస్ పార్టీ రాజీవ్ భవన్ లో ఘనంగా మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు



**తిరువూరు,జూలై 8 (వార్తాప్రభ) :** తిరువూరు పట్టణం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం రాజీవ్ భవన్ లో కాంగ్రెస్ పార్టీ మహానేత ఉమ్మడి రాష్ట్ర మాజి ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి 77 వ జయంతి వేడుకలు కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా నిర్వహించారుబి ఈ సందర్భంగా డా : వై.యస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. బడుగు బలహీన వర్గాలకు ప్రజా సంక్షేమానికి తన దైన శైలి లో ముద్ర వేసుకున్న మహానేత గా ప్రజలకు ఆయన అందించిన సేవలుచిరస్మరణీయమని కాంగ్రెస్ నాయకులు కొనియాడారు ఈ కార్యక్రమం లో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ప్రముఖ సీనియర్ న్యాయవాది పల్లెపాటి శ్రీనివాసరావు , బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బొడ్డు ప్రకాశరావు మరియు మండల పట్టణ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు పాల్గొన్నారు.

# రక్తదానం... ఎన్నో ప్రాణాలకు జీవనాధారం

### దివంగత ఎర్రాప్రగడ సూర్యనారాయణ స్మారకార్థం ఘనంగా రక్తదాన శిబిరం



**అమలాపురం,జూలై 8 (వార్తాప్రభ) :** డా.బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, అమలాపురంలో మానవత్వానికి ప్రతీకగా, సమాజానికి ఆదర్శంగా నిలిచే స్వచ్ఛంద రక్తదాన కార్యక్రమం బుధవారం ఘనంగా నిర్వహించారు. దివంగత ఎర్రాప్రగడ సూర్యనారాయణ జయంతి పురస్కరించుకొని సూర్యనారాయణ స్మారకార్థం ఏర్పాటు చేసిన ఈ రక్తదాన శిబిరం విశేష స్పందనతో విజయవంతమైంది. కుటుంబ సభ్యులు, స్నేహితులు, వైద్యులు, సామాజిక సేవకులు, స్వచ్ఛంద రక్తదాతలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ రక్తదాన శిబిరాన్ని దివంగత ఎర్రాప్రగడ సూర్యనారాయణ కుమార్తె డా. ఎర్రాప్రగడ లక్ష్మీ సౌందర్య ఆధ్వర్యంలో నిర్వహించారు. తన తండ్రి జ్ఞాపకాన్ని కేవలం స్మరించుకోవడానికే కాకుండా, సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమం ద్వారా చిరస్థాయిగా నిలపాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు ఆమె తెలిపారు. ఈ సందర్భంగా డా. లక్ష్మి సౌందర్య భావోద్వేగంతో మాట్లాడుతూ, తమ కుటుంబం ఎదుర్కొన్న అనుభవాలను గుర్తు చేసుకున్నారు. తన తండ్రి ఎర్రాప్రగడ సూర్యనారాయణ అనారోగ్యంతో పలుమార్లు ఆసుపత్రిలో చికిత్స పొందిన సమయంలో అత్యవసరంగా రక్తం అవసరమైన సందర్భాలు ఎన్నో ఎదురయ్యాయని చెప్పారు. ఆ సమయంలో రక్తదాతలు అందించిన సహకారం తమ కుటుంబానికి ఎంతో ధైర్యాన్ని ఇచ్చిందని, ఒక యూనిట్ రక్తం విలువ ఎంత గొప్పదో ప్రత్యక్షంగా అనుభవించామని తెలిపారు. దురదృష్టవశాత్తు తమ తండ్రిని కాపాడుకోలేకపోయినా, ఆయన జ్ఞాపకార్థంగా మరొక కుటుంబం రక్తం కోసం ఇబ్బందులు పడకుండా ఉండాలనే ఉద్దేశంతో ఈ రక్తదాన శిబిరాన్ని నిర్వహించామని చెప్పారు. ప్రతి ఒక్కరూ జీవితంలో కనీసం సంవత్సరానికి ఒకసారి అయినా స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి కోనసీమ జిల్లా బ్లడ్ కోఆర్డినేటర్ సభ్యులు గవర్రాజు, వైద్యులు డా. సునీల్ కుమార్, డా. రాజ్కుమార్ వారి స్నేహితులు విశేష సహకారం అందించారు. కార్యక్రమం నిర్వహణలో వారు అన్ని విధాలా తోడ్పాటునందించి రక్తదాతలను ప్రోత్సహించారు. అదేవిధంగా సహస్ర బ్లడ్ బ్యాంక్, అమలాపురం నిర్వాహకులు శ్రీహరి పర్యవేక్షణలో, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది పవన్ కుమార్, విజయదుర్గతో పాటు మొత్తం వైద్య బృందం రక్త సేకరణను అత్యంత క్రమబద్ధంగా నిర్వహించింది. రక్తదాతలకు అవసరమైన వైద్య పరీక్షలు, భద్రతా చర్యలు, సలహాలు అందిస్తూ శిబిరాన్ని విజయవంతంగా పూర్తి చేశారు. రక్తదాన శిబిరంలో పాల్గొన్న యువత, మహిళలు, సామాజిక సేవకులు, వివిధ వర్గాలకు చెందిన స్వచ్ఛంద దాతలు ఉత్సాహంగా రక్తదానం చేశారు. పలువురు తొలిసారిగా రక్తదానం చేయగా, మరికొందరు గతంలోనూ అనేకసార్లు రక్తదానం చేసిన అనుభవాన్ని పంచుకున్నారు. రక్తదానం చేయడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాలు, అత్యవసర పరిస్థితుల్లో రక్తం అవసరమయ్యే రోగులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని వైద్యులు వివరించారు. ఈ సందర్భంగా రక్తదానం చేసిన ప్రతి దాతకు నిర్వాహకులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి స్వచ్ఛంద సేవాభావం అనేక మంది ప్రాణాలకు ఆశాకిరణంగా నిలుస్తుందని కొనియాడారు. ఒక వ్యక్తి చేసిన రక్తదానం మూడు నుంచి నాలుగు మంది ప్రాణాలను కాపాడగలదని, రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అందువల్ల ప్రతి ఆరోగ్యవంతుడు ముందుకు రావాల్సిన బాధ్యత ఉందని పేర్కొన్నారు. కార్యక్రమంలో పలువురు వక్తలు మాట్లాడుతూ, పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు, కుటుంబ సభ్యుల స్మారక దినోత్సవాలను కేవలం వేడుకలకే పరిమితం చేయకుండా, రక్తదానం, అన్నదానం, మొక్కలు నాటడం వంటి సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తే సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మానవత్వాన్ని చాటిచెప్పే సందేశాన్ని అందించారు. "రక్తదానం అనేది కేవలం ఒక దానం కాదు... అది ఒక ప్రాణానికి కొత్త ఆశను, ఒక కుటుంబానికి కొత్త జీవితాన్ని అందించే మహోన్నత మానవతా సేవ." "మనం కోల్పోయిన జీవితాన్ని తిరిగి తీసుకురాలేము... కానీ మన రక్తదానం ద్వారా మరొక జీవితాన్ని కాపాడగలం. అదే నిజమైన నివాళి... అదే మానవత్వం."అని అన్నారు. చివరగా ప్రతి ఆరోగ్యవంతమైన వ్యక్తి స్వచ్ఛందంగా రక్తదానం చేయాలని, రక్త కొరతతో ఎవరూ ప్రాణాలు కోల్పోకుండా ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని నిర్వాహకులు పిలుపునిచ్చారు.

# ఎన్‌టీఆర్ జిల్లా డీపీఆర్‌వోగా తలుపుల నాగేశ్వరరావు





**విజయవాడ, జూలై 8 (వార్తాప్రభ) :** పశ్చిమగోదావరి జిల్లాలో సమాచార, పౌర సంబంధాల శాఖ సహాయ సంచాలకులుగా పూర్తి అదనపు బాధ్యతలు నిర్వహించి, పదోన్నతిపై ఎన్‌టీఆర్ జిల్లా సమాచార, పౌర సంబంధాల అధికారి (డీపీఆర్‌వో)గా బాధ్యతలు స్వీకరించిన తలుపుల నాగేశ్వరరావు బుధవారం జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ, జాయింట్ కలెక్టర్ ఎస్.ఇలక్కియను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ నూతన డీపీఆర్‌వోకు శుభాకాంక్షలు తెలియజేశారు. సమా చార, పౌర సంబంధాల శాఖ ప్రభుత్వం-- ప్రజల మధ్య సమర్థవంత మైన వారధిగా కీలక బాధ్యతలు నిర్వహిస్తోందని పేర్కొన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు, ప్రజలకు అందుతున్న సేవలు, ప్రభుత్వ విధానాలను వేగవంతంగా, కచ్చితంగా, విస్తృతంగా ప్రజలకు చేరవేసేలా కృషి చేయాలని సూచించారు. జిల్లాలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సంక్షేమ పథకాల ఫలాలు ప్రతి లబ్ధిదారునికీ పూర్తిస్థాయిలో చేరేలా సమర్థవంతమైన సమాచార ప్రసారానికి ప్రాధాన్యమివ్వాలన్నారు. ఆధునిక సాంకేతిక ప్రపంచంలో సమాచార ప్రసారంలో విశ్వసనీయత, పారదర్శకత, సమయపాలనకు ప్రాధాన్యమిస్తూ, జిల్లా సమగ్రాభివృద్ధిలో సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక గుర్తింపు పొందేలా పనిచేయాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో డీఐపీఆర్‌వో కేవీ రమణరావు, డివిజనల్ పీఆర్‌వో కె.రవి, వీవీ ప్రసాద్ పాల్గొన్నారు.

# డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలే వైసిపి లక్ష్యం..

## 77వ జయంతి వేడుకల్లో వైసిపి నేత అన్నా



**మార్కాపురం,జూలై 8 (వార్తాప్రభ) :** ఉమ్మడి రాష్ట్ర ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన ధన్యజీవి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, ఆ మహనీయుని ఆశయాలే లక్ష్యంగా వైసిపి పార్టీ ముందుకు వెళ్తుందని నియోజకవర్గం వైసీపీ ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు అన్నారు. వైసిపి ఆధ్వర్యంలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77వ జయంతి కార్యక్రమం బుధవారం పట్టణంలో పార్టీ నాయకులు ,కార్యకర్తలు, అభిమానుల కోలాహలం మధ్య జరిగింది.ఈ సందర్భంగా అన్నా ఆధ్వర్యంలో పాత బస్టాండ్,తూర్పు బజార్ ల లోని డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం భారీ కేక్ ను కట్ చేసిన ఆయన పార్టీ నాయకులు,కార్యకర్తలకు మిఠాయిలు తినిపించారు. ఈ సందర్భంగా అన్న రాంబాబు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాల ఎన్డీఏ కూటమి పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని, మరోవైపు నిత్యావసర వస్తువుల ధరలు గణనీయంగా పెరగడంతో సామాన్య ప్రజలు అనే ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు.తాము అధికారంలోకి వస్తే జగన్ ప్రభుత్వం కన్నా ఎక్కువగా సంక్షేమ పథకాలను దిగ్విజయంగా అమలు చేస్తామని ఎన్నికల్లో హామీ ఇచ్చిన చంద్రబాబు తీరా అధికారంలోకి వచ్చిన తర్వాత మాట మార్చారని విమర్శించారు. సూపర్ సిక్స్ పథకాలకు తూట్లు పొడిచారని, ప్రజలను నిత్యం మోసం చేయడం ముఖ్యమంత్రికి వెన్నతో పెట్టిన విద్య అని ఆయన అన్నారు. వచ్చే ఎన్నికల్లో జగన్ తిరిగి అధికారంలోకి రావడం ఖాయమని నియోజక వర్గ వైసిపి ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే అన్నా రాంబాబు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి స్టేట్ సెక్రటరీ డాక్టర్ మీర్జా షశీషర్ ఆలీబెగ్, ఆ పార్టీ స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు వెన్నా హనమారెడ్డి, బిసి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి పి ఎల్ పి యాదవ్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ చిర్లంచర్ల బాల మురళి క్రిష్ణ, వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ ఛైర్మన్ గోలమారు శ్రీనివాస రెడ్డి,పట్టణ పార్టీ అధ్యక్షులు ఎస్ కె. సలీమ్, మండల పార్టీ అధ్యక్షులు పోరెడ్డి చెంచి రెడ్డి, నియోజక వర్గ పార్టీ వాణిజ్య విభాగం అధ్యక్షులు బొగ్గరపు శేషయ్య, పార్టీ పట్టణ పరిశీలకులు బట్టగిరి తిరుపతి రెడ్డి, పార్టీ బిసి సెల్ సెక్రటరీ దొంతా నాగరాజు గౌడ్, పార్టీ మహిళా విభాగం రాష్ట్ర కార్యదర్శి కంది ప్రమీలా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రజాదర్బారు లక్ష్యం- ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు

## • గొల్లపూడిలో వినతుల స్వీకరణ





**విజయవాడ రూరల్,జూలై 8 (వార్తాప్రభ) :** ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ప్రజాదర్బారు కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు పేర్కొన్నారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో బుధవారం నిర్వహించిన ప్రజాదర్బారులో ఆయన ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చి అర్జీలు సమర్పించారు.కొందరి సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించగా, మిగిలిన వాటిని నిర్ణీత గడువులోగా పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.కూటమి ప్రభుత్వం ప్రజలకు నేరుగా సేవలందించడానికే ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే వెల్లడించారు.ఈ కార్యక్రమం లో టీడీపీ సీనియర్ నాయకులు, రాష్ట్ర మాజీ కార్యనిర్వాహక కార్యదర్శి బొమ్మసాని సుబ్బారావు, వివిధ శాఖల అధికారులు, టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి నాయకులు, తదితరు లు పాల్గొన్నారు.

# దోష రహిత ఓటర్ల జాబితాను రూపొందించడమే ప్రధాన లక్ష్యం - జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి షా..



**పెనుగంచిప్రోలు,జూలై 8 (వార్తాప్రభ) :** ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ ( స్పెషల్ ఇం టెన్సివ్ రెవిషన్ - సార్ ) కార్యక్రమాన్ని ఎన్.టీ.ఆర్. జిల్లా కలెక్టర్ డాక్టర్ లక్ష్మి షా స్వయంగా క్షేత్ర స్థాయి లో బుధవారం పరిశీలించారు. ఆయన పెనుగంచిప్రోలు మండల కేంద్రం లో జరుగుతున్న సార్ ప్రక్రియను స్థానిక అధికారుల తో కలిసి పరిశీలించి, అధికారుల కు పలు సూచనలు చేశారు.బూత్ లెవల్ ఆఫీసరు లు నిర్వహిస్తున్న తున్న ఇంటింటి సర్వేను డేటా డిజిటలేషన్ ను ఓటర్ హెల్ప్ డెస్క్ లను ఆయన పరిశీలించారు.భారత ఎన్నికల సంఘం ( ఈ సి ఐ )మార్గదర్శి కాలకు అనుగుణంగా పారదర్శక మైన ఈ ప్రకీయలో రాజకీయ పార్టీ లు, బూత్ లెవల్ ఏజెంట్లు భాగస్వామ్యం కావాలని,అర్హులైన ప్రతి ఒక్కరికి ఓటరు జాబితాలో చేర్చాలని ఆయన కోరారు.దోష రహిత ఓటర్ల జాబితాను రూపొందించడమే ఈ ప్రకీయ ముఖ్య ఉద్దేశమని ఆయన స్పష్టం చేశారు. ఓటర్ల నమోదు మార్పులు లేదా చేర్పులకు సంబంధించి ఏవైనా సందేహాలు ఉంటే ఈ.సి.ఐ. హెల్ప్ లైన్ 1950 కు కాల్ చేసి సహాయం పొంద వచ్చని కలెక్టర్ సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ. జి. శ్రీను, తహసీల్దార్ బి కళ్యాణి, బి ఎల్ ఓ లుతదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ హోం గార్డులకు కాకి యూనిఫామ్ అందించిన మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహార్



**పెనుగంచిప్రోలు,జూలై 8 (వార్తాప్రభ) :** పెనుగంచిప్రోలు గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ అమ్మవారి దేవస్థానం వద్ద బుధవారం స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి 77 వ జయంతి సందర్భంగా విఎంఆర్ ఫౌండేషన్ అధినేత వట్టెం మనోహర్ 16 మంది హోంగార్డులకు కాకి యూనిఫాం అందజేశారు.. ఈ కార్యక్రమంలో మ-ుఖ్య అతిథులుగా రాష్ట్ర వైఎస్ఆర్సిపి నాయకులు, అధికార ప్రతినిధి వేల్పుల రవికుమార్ , రాష్ట్ర ప్రచార కమిటీ కార్యదర్శి చౌడవరపు జగదీష్ పాల్గొని వారి చేతుల మీదుగా యూనిఫామ్ అందించడం జరిగింది.ఈ సందర్భంగా వేల్పుల రవికుమార్ మాట్లాడుతూ దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రా జశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని అలాంటి ముఖ్యమంత్రిని మరల చూడలేమని ఆ కల ఒక జగన్మోహన్ రెడ్డి ద్వారా మాత్రమే నెరవేరుతుందని తెలియజేశారు... ఈ సందర్భంగా వట్టెం మనోహర్ మాట్లాడుతూ తెలుగు రాష్ట్రాల్లో ఈరోజు వైయస్సార్ జయంతిని ఒక పండుగలాగా నిర్వహించుకుంటారని వారికి గుర్తుగా వారి పేరు మీద ఒక సేవ కార్యక్రమంగా ఈ రోజు న పోలీస్ హోమ్ గార్డ్ సోదరులకు యూనిఫామ్ అందించడం జరిగిందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట పట్టణ వైఎస్ఆర్సిపి నాయకులు.. దివ్వేల రామారావు, గోగుల వెంకయ్య, గంగోలు వినోద్ కుమార్,తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరులో వైయస్సార్ జయంతి వేడుకలు

## ఘనంగా నిర్వహణ నల్లగట్ల స్వామిదాస్ ఆధ్వర్యంలో నివాళులు



**తిరువూరు,జూలై 8 (వార్తాప్రభ) :** మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపకులు స్వర్గీయ డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఎన్టీఆర్ జిల్లా తిరువూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. తిరువూరు మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైయస్సార్ విగ్రహానికి స్వామిదాస్ ఇతర నాయకులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 2 నిమిషాల పాటు మౌనం పాటించి రాజన్న ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థించారు.నల్లగట్ల స్వామిదాస్ మాట్లాడుతూ... "రాజశేఖర్ రెడ్డి గారు కేవలం ముఖ్యమంత్రిగా మాత్రమే కాకుండా, పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నాయకుడు. ఆయన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా లక్షల మంది పేదలకు ఉచిత వైద్యం అందించారు. 108, 104 అంబులెన్స్ సేవలు, జలయజ్ఞం ప్రాజెక్టులు, రైతులకు ఉచిత కరెంట్, విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ లాంటి అనేక సంక్షేమ పథకాలతో సామాన్యుడి జీవితాన్ని మార్చారు" .రాజన్న చూపించిన బాటలోనే మన నాయకుడు వైయస్ జగన్ మోహన్ రెడ్డి గారు నవరత్నాల ద్వారా ప్రతి ఇంటికీ సంక్షేమాన్ని అందించారు. అమ్మ ఒడి, వైయస్సార్ రైతు భరోసా, వైయస్సార్ ఆసరా, చేయూత వంటి పథకాలు నేటికీ ప్రజలు గుర్తుంచుకునేలా ఉన్నాయి" అంతేకాదు స్వర్గీయ ఎన్.టి.రామారావు ప్రవేశ పెట్టిన రెండు రూపాయల కిలో పథకాన్ని వైయస్సార్ కొనసాగించారు అని స్వామిదాస్ తెలిపారు అనంతరం పట్టణంలో పలు వైఎస్ఆర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు .వైయస్సార్ ఆశయాలను, ఆదర్శాలను ప్రతి కార్యకర్త ఇంటింటికీ తీసుకెళ్లాలి. రాజన్న పేరు చెప్తేనే పేదల కళ్ళలో ఆనందం కనిపిస్తుంది. అలాంటి మహానేతను మనమంతా ఆదర్శంగా తీసుకుని పార్టీని బలోపేతం చేయాలి" మరల ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పార్టీ, మండల, గ్రామ స్థాయి నాయకులు, మహిళా విభాగం, యువజన విభాగం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వైయస్సార్ చూపిన మానవతా విలువలను, సేవా భావాన్ని కొనసాగిస్తామని నాయకులు తెలిపారు. తిరువూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ జయంతి సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నల్లగట్ల స్వామిదాస్ నివాళులు అర్పించారు.

# శేషాపురం భక్తులకు దివ్య పుణ్యయాత్ర..

## • యువనేత బీవీ అరుణ్ కుమార్ రెడ్డి, విహెచ్‌పీ ఉపాధ్యక్షురాలు చిన్నపరెడ్డి పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో

## త్రివేణి సంగమం నుంచి అయోధ్య బాలరాముడి వరకు ఆధ్యాత్మిక వైభవం





**అయోధ్య,జూలై 8 (వార్తాప్రభ) :** శేషాపురం గ్రామ భక్తులు పవిత్ర పుణ్యక్షేత్రాల సందర్శనతో అరుదైన ఆధ్యాత్మిక అనుభూతిని సొంతం చేసుకున్నారు. తెలుగుదేశం యువనేత బీవీ అరుణ్ కుమార్ రెడ్డి, జయనగర్ జిల్లా విశ్వహిందూ పరిషత్ (విహెచ్‌పీ) ఉపాధ్యక్షురాలు చిన్నపరెడ్డి పద్మావతి రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ పుణ్యయాత్రలో భక్తులు ముందుగా పవిత్ర ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానాలు ఆచరించి, అనంతరం శ్రీరామ జన్మభూమి అయోధ్యకు చేరుకుని సరయూ నది ఘాట్‌ను దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భవ్యమైన శ్రీరామ జన్మభూమి మందిరంలో బాలరాముడి దివ్య దర్శనం చేసుకుని దేశం సుభిక్షంగా ఉండాలని, ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖశాంతులు కలగాలని భక్తిశ్రద్ధలతో ప్రార్థనలు చేశారు. ఆలయ ప్రాంగణంలో వేదఘోషలు, భక్తిమయ వాతావరణం మధ్య బాలరాముడి దర్శనం భక్తులను భావోద్వేగానికి గురిచేసింది. ఈ సందర్భంగా యువనేత బీవీ అరుణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భారతీయ సంస్కృతి, సనాతన ధర్మ గొప్పతనాన్ని ప్రత్యక్షంగా అనుభవించే అవకాశం ఈ పుణ్యయాత్ర ద్వారా లభించిందని, యువతలో ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి యాత్రలు ఎంతో అవసరమని అన్నారు. విహెచ్‌పీ జయనగర్ జిల్లా ఉపాధ్యక్షురాలు చిన్నపరెడ్డి పద్మావతి రెడ్డి మాట్లాడుతూ ప్రయాగరాజ్ త్రివేణి సంగమంలో పుణ్యస్నానం నుంచి అయోధ్య బాలరాముడి దర్శనం వరకు ప్రతి ఘట్టం భక్తుల జీవితాల్లో చిరస్మరణీయ అనుభూతిగా నిలిచిందని, శ్రీరాముని కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. శేషాపురం గ్రామ భక్తులు అయోధ్య శ్రీరామ మందిరం ముందు జ్ఞాపకార్థం సమూహ చిత్రాలు దిగుతూ ఈ పుణ్యయాత్రను జీవితంలో మరపురాని ఆధ్యాత్మిక అనుభవంగా అభివర్ణించారు.

# వైఎస్సార్‌కు వాడవాడలా ఘన నివాళులు



**గుడ్లవల్లేరు,జూలై 8 (వార్తాప్రభ) :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలను బుధవారం వాడవాడలా వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. గుడ్లవల్లేరు, వడ్లమన్నాడులో మహానేత విగ్రహాలకు పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. కేక్‌లను కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, యువజన విభాగ మండల అధ్యక్షుడు గుదే రవి, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోటప్రోలు నాగు, కొండలమ్మ ఆలయ మాజీ ఛైర్మన్లు పెన్నేరు ప్రభాకరరావు, శేషం గోపి, పార్టీ జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిరియాల బాబు రాజేంద్రప్రసాద్(ఎంఆర్పీ), పార్టీ కూరాడ గ్రామాధ్యక్షుడు శాయన దుర్గాప్రసాద్, పార్టీ నియోజకవర్గ ఐటీ విభాగ అధ్యక్షుడు కుందేటి ఫణి, పార్టీ నియోజకవర్గ వాణిజ్య విభాగ అధ్యక్షుడు కుంచపర్తి సాయి, నియోజకవర్గ స్టూడెంట్ విభాగ అధ్యక్షుడు యార్లగడ్డ మహేష్, పార్టీ మామిడికోళ్ళ గ్రామాధ్యక్షుడు చావా కిషోర్, పార్టీ నాయకులు పెనుమాల రంగారావు, కొడాలి శివ, మద్దాల గణేష్, కొడాలి సుధాకర్, కొడాలి రవితేజ, పామర్తి రామ్మోహన్, మంటాడ చలమయ్య, కొడాలి జోజి, కొనాల ప్రసాద్, కంభం ఇమ్మాన్యుయేల, భాషా, పంతగాని సురేష్, కాటూరి మెర్సీ, వీరాబత్తిన రవి, పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# వైయస్సార్ 77 జయంతి ఉత్సవ మహోత్సవాలు



**విస్సన్నపేట,జూలై 8 (వార్తాప్రభ) :** స్థానిక మండల కేంద్రంలో వైయస్సార్ 77వ జయంతి ఉత్సవ మహోత్సవ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ విగ్రహానికి పూలదండలు వేసి సీనియర్ నాయకులు నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గద్దల మల్లయ్య వైస్ ఎంపీపీ రెడ్డి శ్రీనివాసరావు , మండల అధ్యక్షులు ఓలేటి దుర్గారావు , పట్టణ అధ్యక్షులు నెక్కలపు వెంకట కుటుంబరావు, జిల్లా లీగల్ సెల్ కార్యదర్శి శిరసాని ప్రకాష్ , జయకర్, అనసాని లాలయ్య మాజీ వైస్ సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి, సీతరెడ్డి, పిల్లి రాజేష్ ,రవి చందా గారు, రెడ్డి నటరాజ్ , దస్తగిరి, నాంచారయ్య రెడ్డి ముత్యాల రావు , మాధవ రెడ్డి ఎర్రబాబు, కోట బ్రదర్స్, గంజినబోయిన ఆంజనేయులు , గుర్రం కృష్ణ రావు , రెడ్డి శేషగిరి , అబ్బినేని కృష్ణ , బాజీ బాబా ,ఎలీషా , , రామవరపు శ్రీనివాసరావు , ఆర్ దుర్గాప్రసాద్, వెంగల బ్రదర్స్, లకుశీ పవన్ , చిట్లూరి వెంకటేష్ , సీతారామయ్య విక్రమ్ సానం శ్రీను, బాజీ ఆలీ, రామకృష్ణ , సానం సతీష్ , లాగు ప్రదీప్ , చిన్నప్ప , కేశవ , హరి , పలగాని శ్రీను , పోతురాజు శ్రీను తదితరులు నివాళులర్పించారు.

# ఆటో రాధాకు ఎమ్మెల్యే వెనిగండ్ల ఘన నివాళులు...



**గుడ్లవల్లేరు,జూలై 8 (వార్తాప్రభ) :** మండలంలోని అంగలూరుకు చెందిన గుడివాడ ఆటోవర్కర్ల యూనియన్ అధ్యక్షుడు చిలుముల రాధాకష్ణారావు(ఆటో రాధా)(59) మతి చెందారు. ఆయన భౌతిక ఖాయానికి గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము బుధవారం పూలమాల లు వేసి నివాళులర్పించారు. రాధా కుమారులు చిలుముల అభయాంజనేయ స్వామి, ఫణిని ఆయన పరామర్శించారు. కార్యక్రమంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ కార్యదర్శి కొడాలి రామరాజు, గ్రామ మాజీ సర్పంచి మేడేపల్లి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కూసం కుటుంబానికి కొడాలి పరామర్శ...



**గుడ్లవల్లేరు,జూలై 8 (వార్తాప్రభ) :** మండల కాపు సంఘ నేత కూసం కోటేశ్వరరావు(65) మంగళవారం రాత్రి మతి చెందారు. ఆయన భౌతికఖాయానికి రాష్ట్ర మాజీ మంత్రి కొడాలి వెంకటేశ్వరరావు(నాని) పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబానికి సానుభూతి ప్రకటించి పరామర్శించారు. కార్యక్రమంలో ఎన్టీఆర్ స్టేడియం మాజీ వైస్ ఛైర్మన్ పాలేటి చంటి, సాయి విద్యానికేతన్ అధినేత శింగంశెట్టి ఆదినారాయణ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు శాయన రవి, యువజన విభాగ మండల అధ్యక్షుడు గుదే రవి, పార్టీ జిల్లా యువజన విభాగ ప్రధాన కార్యదర్శి మిరియాల బాబు రాజేంద్రప్రసాద్(ఎంఆర్పీ) తదితరులు పాల్గొన్నారు.

Printer Publisher and owned by V. Sree Ram Yadav. Printed at Arunodaya Notebook Mfrs Pvt Ltd #33-5-9, Papaiah Street, Seetharampuram, Vijayawada, Andhra Pradesh and Published from D.No.30-22-3/11, Beside Union Bank Of India, Kotha Vantena Road, Seetaramapuram, Vijayawada - 520004, A.P. Editor V. Sree Ram Yadav, RNI No. 12176/2004 E-mail: varthaprabhatelugudaily@gmail.com. Cell: 9347993188